సూర్య 17వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శనివారం 24, ఆగస్టు 2024 పేజీలు - 8

# స్వర్ణగిరిలో సామూహిక వరలక్ష్మి వ్రతం



భువనగిరి మేజర్‌న్యూస్ః శుక్రవారం స్వర్ణగిరిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణ మాసం పురష్కరించుకుని మూడవ శుక్రవారం సామూహిక వరలక్ష్మి వ్రతంను ఘనంగా నిర్వహించారు. ఉదయం 5 గంటలకు స్వామి వారికి అర్చకల స్వాముల సుప్రభాతసేవ మహోత్సవాన్ని అత్యంత వైభవపేతంగా నిర్వహించారు. స్వామి వారికి నిత్యారాధన పురష్కరించుకుని ఆర్చక స్వాములు వేద మంత్రాలతో సువర్ణ బిందె తీర్ధంను బంగారపు బావి నుండి తీసి ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రావణమాసం సందర్భంగా శ్రీ పద్మావతి అమ్మ వారికి పంచకలశ స్నపన తిరుమంజసం నిర్వహించారు.

# రైతుల ఇబ్బందులను పరిష్కరించేందుకే నూతన ఆర్ ఓ ఆర్ చట్టం 2024

## రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి




**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

రైతుల ఇబ్బందులను పరిష్కరించేందుకే నూతన ఆర్ ఓ ఆర్ చట్టం 2024ను తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో తెలంగాణ హక్కుల రికార్డు 2024 ముసాయిదాపై ఏర్పాటు చేసిన సదస్సు, చర్చ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రైతుకు కలిగే ఇబ్బందులను తొలగించేందుకే నూతన ఆర్ ఓ ఆర్ చట్టం 2024 ను తీసుకువ స్తున్నట్లు రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు. జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ రైతులకు ఇంకా మెరుగైన భూ రికార్డుల విధానాన్ని తీసుకువచ్చేందుకు 2020 చట్టం స్థానంలో 2024 చట్టం తెచ్చే క్రమంలో భాగంగా ఆగస్టు 3 నుండి క్షేత్రస్థాయిలో సూచనలు, సలహాలు తీసుకోవడం జరుగుతుందని, రైతులకు నష్టం కలగకుండా పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇవ్వాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమని, అందుకే బహిరంగం చర్చను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత చట్టంలో ఇబ్బందులను సులభంగా పరిష్కరించే పరిష్కారం కొత్తం చట్టం ద్వారా అమలవుతుందన్న నమ్మకం తనకుందని, రైతులకు ఇబ్బందులు లేనప్పుడే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని అన్నారు. స్థానిక సంస్థల టి.పూర్ణచంద్ర, కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్, వివిధ వర్గాల ప్రతినిధులు ఈ చర్చలో పాల్గొన్నారు.

# ఎత్తిపోతల పథకాలకు అవసరమైన భూసేకరణ ప్రతిపాదనలు పంపించాలి

## జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**



ఎత్తిపోత పథకాలకు అవసరమైన భూసేకరణ ప్రతిపాదనలు పంపించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన లిఫ్ట్ ఇరిగేషన్ భూసేకరణ పై నీటిపారుదల, రెవిన్యూ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలోని అన్ని డివిజన్ల పరిధిలో చేపట్టనున్న లిఫ్ట్ ఇరిగేషన్లకు సంబంధించి అవసరమయ్యే భూముల పూర్తి వివరాలతో ప్రతిపాదనలు పంపించాలని ఎక్కడైన ప్రభుత్వ భూములు, ఆసైన్డ్ భూములు ఉన్నట్లయితే వెంటనే ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పట్టాభూములు ఉంటే నిబంధన ప్రకారం రైతులతో మాట్లాడి సేకరిస్తామన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ కింద ఎక్కడ భూములు అవసరమో వాటి వివరాలను తక్షణమే పంపిచాలన్నారు. మిర్యాలగూడ డివిజన్లో నె ల్లికల్ స్టేజ్1కు సంబంధించి 7.4 ఎకరాలకు వారంలోపు పిఎన్ జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. డిండి కింద దేవరకొండ డివిజన్ పరిధిలో అంబాభవాని, కంబాలపల్లి, పొదిల్ల లిఫ్ట్ ఇరిగేషన్లకు సంబంధించిన భూసేకరణపై ఇంజనీరింగ్, రెవిన్యూ అధికారులు సరైన విధంగా ప్రణాళిక తయారు చేయాలని, ఎలాంటి సమస్యలు ఉన్న ఈ నెల చివరి నాటికి అన్ని పరిష్కరించాలన్నారు. ఆర్డీవోలు భూసేకరణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్, జిల్లా అటవీశాఖ అధికారి రాజశేఖర్, ఆయా లిఫ్ట్ ఇరిగేషన్ల భూసేకరణ సమీక్ష సందర్భంగా జిల్లా కలెక్టర్‌తో వివరాలను తెలియజేశారు. నీటి పారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ఆర్డీవోలు, తదితరులు హాజరయ్యారు.

# మిషిన్ పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా కామినేని వైద్య విద్యార్థులకు అవగాహన సదస్సు




## నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్గొండ జిల్లా బ్యూరో**

మిషిన్ పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా కామినేని వైద్య విద్యార్థులకు నిర్వహించిన మాదక ద్రవ్యాల నిర్మూలన, ఈవ్ టీజింగ్, యాంటీ ర్యాగింగ్ చట్టాలపై, సోషల్ మీడియాపై అవగాహన సదస్సుల్లో నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు గంజాయి రహిత సమాజమే లక్ష్యంగా ప్రతి మిగతా 3లో

# విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

8లో

# అమ్మవారి ఊంజల్ సేవా ఉత్సవం

# నాగార్జునసాగర్ నీటి సమాచారం

సాగర్ ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు...

ప్రస్తుత నీటి మట్టం 589.10 అడుగులు...

| | | |
|---|---|---|
| పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం | - | 312.0450 టిఎంసిలు |
| ప్రస్తుత నీటి నిల్వ సామర్థ్యం | - | 309.3558 టిఎంసిలు |
| | | క్యూసెక్కులు |
| ఇన్ ఫ్లో | - | 48,214 |
| ఔట్ ఫ్లో | - | 48,214 |
| రైట్ కెనాల్ | - | 8221 |
| లెఫ్ట్ కెనాల్ | - | 8280 |
| ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా నీటి విడుదల | - | 29,313 |
| క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల | - | --- |
| ఎస్ఎల్బీసీ ద్వారా నీటి విడుదల | - | 1800 |

# నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రిలో కుర్చీలో ప్రసవం సంఘటనపై పూర్తి విచారణ

## బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర



**నల్గొండ జిల్లా బ్యూరో**

నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రిలో కుర్చీలో ప్రసవం సంఘటనపై పూర్తి విచారణ జరుపుతున్నామని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం ఆయన ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి సందర్శించి కుర్చీలో ప్రసవించిన అశ్విని, వారి కుటుంబ సభ్యులతో ముఖాముఖి మాట్లాడి పూర్తి వివరలు తెలుసుకున్నారు. అంతేకాక ఆసుపత్రి పర్యవేక్షకులు, ఆర్ఎంఓ, డ్యూటీ డాక్టర్‌లతో సంఘటన పూర్తి వివరాలను తెలుసుకున్నారు. అనంతర మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాత్రి నల్గొండ ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం జరిగినట్లు జిల్లా యంత్రాంగం దృష్టికి రాగానే ఆసుపత్రి డాక్టర్లను అప్రమత్తం చేశామని తెలిపారు. తల్లి, బిడ్డ ఆరోగ్యంగా, క్షేమంగా మిగతా 6లో

# రైతు రుణమాఫీ అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

## – చింతల వెంకటేశ్వర్ రెడ్డి



భువనగిరిటౌన్ మేజర్‌న్యూస్:తెలంగాణ రైతులకు సంబందించిన రైతు రుణమాఫీ అమలులో విఫలం చెందినారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి.ఈ సందర్భంగా మండల పరిదిలోని ఆనంతారం గ్రామములో జర్నలిస్టు సమావేశంలో మాటలాడుతు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన రైతు రుణమాఫీ, నేడు ఎక్కడ కూడ రైతులకు రుణమాఫీ జరగలేదు అని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా రైతులకు రుణమాఫీ జరిగే వరకు ప్రశ్నిస్తుంటామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెల్పారు.రైతుపెట్టిబడిగా బీఆర్ఎస్ పార్టీ రైతులకు రైతు బందు పథకం ద్వార సకాలంలో అందిస్తే నేటికి కాంగ్రెస్ ప్రభుత్వం నేటికి ఇవ్వలేదని ఆరోపించారు.కరెంట్ కూడ వ్యవసాయానికి సరిగి ఇవ్వడంలేదు అని అన్నారు.వరి రైతులకు క్వింటాకు 500లు ఇస్తాం అని చెప్పి రైతులను మోసం చేసినదని తెల్పారు.తాము రైతుల గురించి రుణమాఫీ అడుగుతుంటే,కాంగ్రెస్ పార్టీ ప్రజల మైండ్‌ను సచివాలయంలో రాజీవ్ గాంధీ విగ్రహంను తెరపైకి తీసుకు వచ్చినారని తెల్పారు.గతంలో బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ అధికార ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దేశంలోనే ప్రజలకు సంక్షేమ పథకాలను అందించిన ముఖ్యమంత్రిగా పేరుతేచ్చుకున్నారని తెల్పారు.కాలేశ్వరంపై అసత్యరోపణలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం మరి నేడు కాలేశ్వరం పూర్తిగా నీటితో నిండు కుండలాగున ఉన్నదని,ఎందుకు ఇప్పుడు కుంగి పోలేదు అని ప్రశ్నించారు.నీరు ఇస్తే రైతులకు బాగా పంటలు పండితే మరల కేసిఆర్‌కు పేరు వస్తుందని నీటిని విడుదల చేయడం లేదూ అని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం అబివృద్ధే ధ్యేయంగా ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు పోయినదని తెల్పారు.నేడు ముఖ్యమంత్రి రైతులను గాలికి వదిలివేసి గాలిలో ఢిల్లీకి చెక్కర్లు కోడుతున్నారని ఆరోపించారు.మన జిల్లా గుండ పోతున్న త్రిబుల్ఆర్‌ను అలైన్మెంట్ మార్చుతామని నేడు అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గాని,మంత్రి కోమటిరెడ్డి గాని స్దానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అట్టి రైతులను పట్టించకోవడం లేదు అని అన్నారు.రైతులకు న్యాయం జరగాలని బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు రైతుల కోసం ధర్నా చేస్తున్న తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ పై కాంగ్రెస్ గుండాలు దాడులు చేయడం హేయమైన చర్య అని అన్నారు.అలాగుననే యాదగిరిగుట్ట దేవాలయంలో మాజీ మంత్రి హరీష్ రావు స్వామిని దర్శనం చేసి మీడియా సమావేశం పెట్టడడంతో కాంగ్రెస్ నాయకులు శుద్ధి చేయడం ఎంతవరుకు న్యాయం అని అన్నారు.ఈ కార్యక్రమములో జిల్లా నాయకులు కుతాడి సురేష్,వల్లపు విజయ్,బాలరాజ్,గాజుల నవీన్,కావడి నవీన్,శ్రీశైలం,నరేష్ తదితరులు పాల్గోన్నారు.

# ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలి



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ ః ఆంక్షలు లేకుండా రైతులకు 2 లక్షల రుణమాఫీ చేయాలని సీపీఎం మండల కార్యదర్శి చలకాని మల్లయ్య అన్నారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మండల తహసిల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు జరిగి పది నెలలు కావస్తున్నా వారు ఇచ్చిన హామీలు ఆరు గ్యారెంటీలలో కొన్ని అమలు చేసి మిగతా వాటిని వదిలేశారన్నారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు మక్కా బుచ్చి రాములు, సైదులు, శ్రీను, జగన్, బట్ట రామ చంద్ర యశబోయిన రామ పాల్గొన్నారు.

# తహసిల్దార్‌ను సన్మానించిన నాయకులు



శాలిగౌరారం మేజర్ న్యూస్: శాలిగౌరారం మండల నూతన తహసిల్దార్‌గా నియమితులైన పి. యాదగిరిని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునిల్ మాదిగ ఆధ్వర్యంలో తహశిల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం బోడ సునిల్ మాదిగ మాట్లాడుతూ మండలంలో నెలకొన్న పేద ప్రజల రెవిన్యూ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బాకీ వెంకటయ్య, అడ్లూరు గ్రామ మాజీ సర్పంచ్ బోడ నర్సయ్య, ఉప్పలంచ గ్రామ మాజీ సర్పంచ్ బండారు మల్లయ్య, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కూరం లింగయ్య, బట్ట శ్రీను, కోక మల్లయ్య, వేముల శంకర్, వంటెపాక రఘురాం, బోడ అరుణ్, కారుపాటి అంబేద్కర్, బందెల ఉదయ్, మాచర్ల ప్రతాప్, చింత సతీష్, బోడ నవీన్, బట్ట భిక్షం తదితరులు పాల్గొన్నారు.

# విష జ్వరాల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ఎంపిడివో గార్లపాటి జ్యోతిలక్ష్మి



శాలిగౌరారం, మేజర్‌న్యూస్: విష జ్వరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలపి ఎంపిడివో గార్లపాటి జ్యోతిలక్ష్మి అన్నారు. శాలిగౌరారం మండల పరిధిలోని బాలిశెట్టి గూడెంలో విష జ్వరాలు వస్తున్నాయన్న సమాచారంతో శుక్రవారం ఫ్రైడే-డ్రైడే సందర్భంగా మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా లాంటి సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపిడీవో ఆయా కాలనీలు తిరుగుతూ పగిలిన కుండల్లో, టైర్లలో నిల్వ ఉన్న నీటిని తొలగించారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం ఎంపీవో పద్మ, పంచాయతీ కార్యదర్శి విజయ్, ఆరోగ్య సిబ్బంది మొలుగూరి భాస్కర్, టిఎ పాల్గొన్నారు.

# సత్వరమే టెక్నికల్ సమస్యలను పరిష్కరించాలి

## – కోమటిరెడ్డి చంద్రారెడ్డి

ఆత్మకూర్(ఎం) మేజర్‌న్యూస్:రుణాలు తీసుకున్న రైతులందరి రైతు రుణమాఫీ చేయాలని, ఎమైన టెక్నికల్ సమస్యలు ఉంటే సత్వరమే పరిష్కరించాలని రైతు సంఘం జిల్లా సహయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్.శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామీణ వికాస బ్యాంక్ వద్ద రైతులు చేస్తున్న ధర్నాకు మద్దతు తెల్పి, వారితో కలసి స్దానిక ఎంఆర్ఓ కార్యలయంలోని డిప్యూటి ఎంఆర్ఓకో వినతి పత్రంను ఇచ్చారు. అనంతరం చంద్రారెడ్డి మాటలాడుతు ప్రభుత్వం తెచ్చిన మార్గదర్శకాలను తక్షణమే సవరించాలని కోరారు.రేషన్ కార్డు తదితరలను పరిగణలోకి తీసుకోవద్దు అని తెల్పారు.ప్రభుత్వం చెప్పిన విధంగా తక్షణమే 31వేల కోట్ల నిధులను విడుదల చేయాలని అన్నారు.రైతుల ఖాతాలలో రుణమాఫీ చేసిన తరువాతనే వడ్డి వసులు చేసుకోవాలని డిమాండ్ చేసారు.ఈనెల 27వ తేదిన జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద రైతులతో కలసి చెపట్టిన ధర్నా కార్యక్రమములో పార్టీలకు అతీతంగా పాల్గోన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమములో సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం,సిఐటియు మండల నాయకులు రచ్చ గోవర్దన్, రాచమల్ల సత్తయ్య,తుమ్మల సత్యనారాయణరెడ్డి,రైతులు బుచ్చయ్య, చంద్రయ్య తదితరులు పాల్గోన్నారు.



# మార్కండేయ స్వామి దేవాలయ నిర్మాణానికి లక్ష విరాళం

## గోళి నరేందర్ రెడ్డి



బీబీనగర్, మేజర్‌న్యూస్ ః మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న మార్కండేయ స్వామి దేవాలయ నిర్మాణానికి తన వంతు సహాయంగా తాజా మాజీ ఎంపీటీసీ గోళి నరేందర్ రెడ్డి 1లక్ష రూపాయల విరాళం శుక్రవారం ఆలయ నిర్వహకులకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శివయ్య, ఆకుల సత్తయ్య, సామల ప్రభాకర్, వీరేశం, శంకర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవ కార్యక్రమం





చందూర్ మేజర్ న్యూస్: జాతీయ అంతరిక్ష దినోత్సవం కార్యక్రమాన్ని శుక్రవారం చందూర్ హైస్కూల్లో భారత్ చంద్రయాన్ విజయోత్సవ సభ నిర్వహించడం జరిగింది. కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు ఎడ్ల భిక్షం ఆధ్వర్యంలో విక్రమ్ సారాభాయ్ చిత్రపటానికి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు కె. వెంకటరెడ్డి మాట్లాడుతూ అంతరిక్ష శాస్త్రీయ విషయాలను విద్యార్థులకు ఆసక్తికరంగా వివరించడం జరిగిందని తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం పాల్గొనడం జరిగింది.

# భువనగిరిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

**- ఎస్ఎఫ్ఐ**



భువనగిరి మేజర్‌న్యూస్ఃఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చింతల శివ అధ్యక్షతన శుక్ర వారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా మాటలాడుతు భువనగిరి పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. అదేవిదంగా ప్రభుత్వ విద్య పరిరక్షణకై సంక్షేమ హస్టల్ సంరక్షణకై ఎస్ఎఫ్ఐ సమరబేరి సైకిల్ యాత్ర ఈనెల 23 నుండి 28 వరకు జిల్లా వ్యాప్తంగా 600కిలోమీటర్ల పైకిల్ యాత్రను నిర్వహించడం జరుగుతందని తెల్పారు.కోటి ఆశలతో కోట్లాడి తెచ్చుకన్న తెలంగాణ రాష్ట్రలో ప్రభుత్వ విద్య సంక్షోభంలో ఉన్నదని,పాలకులు మారుతున్న గాని విద్యా రంగ సమస్యలు మారడంలేదు అని అన్నారు.గత 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో విద్య రంగం పూర్తిగా బ్రష్టు పట్టినదని అన్నారు.విద్యార్ధుల తీవితాలతో ఆటలాడుకున్నారని ఆరోపించారు.ఇకనైన కాంగ్రేస్ ప్రభుత్వం కాలయాపన చేయకుండ విద్య రంగంపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేసారు.ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న 8 వేల కోట్ల స్కాలర్‌షిప్ బిల్లులను విడుదల చేయాలని అన్నారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హస్టల్ విద్యార్ధుల చార్జీలను పెంచాలని అన్నారు.గురుకుల పాఠశాలలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.విద్యా రంగానికి ఎక్కువ నిధులు విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న పోస్టులను బర్తి చేయాలని కోరారు.నియోజక వర్గానికి ఒకటి చొప్పున పాలిటెక్నికల్ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరారు.ఈ యాత్ర ద్వార జిల్లాలో విద్య రంగంలో ఉన్న సమస్యలను వెలికితి,సంబందిత అధికారుల దృష్టికి తీసుకు పోతామని తెల్పారు.ఈ కార్యక్రమములో మాజీ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి మల్లేశం, జిల్లా మాజీ కార్యదర్శి వనం శ్రీశైలం,జిల్లా కార్యదర్శి లావుడియా రాజు,ఉపాధ్యక్షులు శివాని నాగరాజు,రాహుల్,జిల్లా కమీటి సభ్యులు శ్రీనివాస్, జగన్, నరేందర్, ఉదయ్,నాగరాజు,విగ్నేష్,సురేష్ పాల్గోన్నారు.

# గత శాసన సభ ఎన్నికలలో కాంగ్రేస్ సేవాదళ్ కృషి వెలకట్టలేనిది



భువనగిరి మేజర్‌న్యూస్ఃశుక్రవారం హైద్రాబాద్‌లోని గాంధీభవన్‌లో కాంగ్రేస్ సేవాదళ్ ఆద్వర్యంలో రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఒక సంవత్సరం పూర్తి అయిన సందర్బంగా సేవాదళ్ ఆద్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమము నిర్వహించారు.ఈ 365 రోజులలో బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలను సేవదళ్ నాయకులు,కార్యకర్తలు ఎండగడుతుచజరిగిన శాసన సభ ఎన్నికలలో కాంగ్రేస్ పార్టీ గెలుపుకు ఎంతగానో కృషి చేసినది.ప్రతి ఎమ్మెల్యే గెలుపులో సేవాదళ్ కృషి ఎంతగానో కలదు.అదేవిదంగా పార్లమెంట్ ఎన్నికల సందర్బంగా కాంగ్రేస్ పార్టీ ఎన్నికల మేనిఫోస్టోలో ఇచ్చిన హమీలను రూ॥500లకు గ్యాస్,రూ॥2లక్షల రైతు రుణమాఫీ,మహిళలకు ఉచిత బస్ ప్రయాణ,ఆరోగ్యశ్రీ లాంటి సేంక్షమ పథకాలను సేవాదళ్ నాయకులు,కార్యకర్తలు ఇంటింటికి పోయి వివరించడంలో సఫలికృతులు అయినారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ,డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు రానున్న స్దానిక సంస్దల ఎన్నికలలో కూడ కాంగ్రేస్ భర్దులను గెలిపించుకోవాలని అందుకు ప్రతి సేవాదళ్ నాయకులు కృషి చేస్తామని తెల్పారు.ఈ సందర్బంగా పలువురు నాయకులు మాటలాడుతు రాబోయో రోజులలో తమ రాష్ట్ర అధ్యక్షులకు కార్పోరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమములో రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజు,రాష్ట్ర కార్యదర్శి మధు,మహిళ సేవాదళ్ ప్రెసిడెంట్ శకుంతల రెడ్డి,యాదాద్రి జిల్లా జనరల్ సెక్రటరీ వాజిద్,సంగీత,రాజమణి,తదితరులు పాల్గోన్నారు.

# స్వచ్ఛంద సంస్దల సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**- కేతావత్ చిరంజీవి**



భువనగిరి టౌన్, మేజర్‌న్యూస్ ః స్వచ్ఛంద సంస్దల ప్రతినిధులు, దాతలు అందించే ఆర్ధిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సామాజిక కార్యకర్త కేతావత్ చిరం జీవి అన్నారు. మండల పరిదిలోని ఆకుతోట బావి తండాలో ఇటివల మరణించిన కేతావత్ మంగ్త నాయక్ కుటుంబ సభ్యులను పరామార్శించి, వారికి ధైర్యం చెప్పి "కస్తూరి ఫౌండేషన్"చైర్మన్ శ్రీ చరణ్ అందించిన రూ॥5వేలను వారి కటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమములో కేతావత్ మురళి,రాజు నాయక్, పాండు, శ్రీనివాస్, మహేందర్,సుధాకర్, పరేందర్, భాషా నాయక్,మురళి, సురేష్ తదితరులు పాల్గోన్నారు.

# సన్నబియ్యం నాణ్యతను పరిశీలించిన పౌరసరఫరాల అధికారులు



భువనగిరికలెక్టరేట్ మేజర్‌న్యూస్ఃశుక్రవారం జిల్లాలోని పలు అంగన్వాడీ కేంద్రాలు మరియు ప్రభుత్వ హస్టల్‌లలో విద్యార్ధులకు పెడుతున్న అన్నం సన్నబియ్యంలో నాణ్యతలను కమీషనర్ పౌరసరఫర అధికారుల ఆదేశాను సారం శుక్రవారం జిల్లా ఫౌర సరఫరాల సంస్ద జిల్లా మేనేజర్ ఎస్ జగదీస్ కుమార్ మరియు సహయ పౌర సరఫరాల అధికారి రోజా రాణి నేతృత్వంలో పౌర సరఫరా సాంకేతిక సిబ్బంది పలు హస్టలు మరియు అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించారు.అయా కేంద్రాలలో ఉన్న సన్నబియ్యంను పరిశీలించారు.శాంపిల్స్ తీసుకున్నారు.ఈ సందర్బంగా మాటలాడు తు సన్నబియ్యం నాణ్యతగానే ఉన్నాయని తెల్పారు.వార్డెన్‌లు కూడ విద్యార్ధులకు అన్నం వండేటప్పుడు శుబ్రం చేసి వండాలని సూచించారు.

# సమీక్ష సమావేశం నిర్వహించిన ఇంచార్జ్ జిల్లా సంక్షేమ అధికారి శైలజ



భువనగిరికలెక్టరేట్ మేజర్‌న్యూస్ ః ఇటివల భువనగిరి ప్రాజెక్ట్‌లోని అర్బన్-2 సెక్టార్ ముదిరాజ్ వాడ అంగన్వాడీ కేంద్రంలో కుళ్లిన గుడ్లు వెలుగులోకి రావడంతో ఇంచార్జ్ జిల్లా సంక్షేమ అధికారి శైలజ జిల్లాలో ఉన్న సిడిపివోలు మరియు పూపర్ వైజర్లు అందరికి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా మాటలాడుతు అంగ న్వాడీ కేంద్రాలకు సప్లై చేయబడిన పోషక అహర నిల్వలు మరియు గోడు గుడ్లను తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

# ఉపాధ్యాయులు బిక్షం ఆర్ధిక సహాయంతో భోజన వంట శాల నిర్మాణం



ఆత్మకూర్(ఎం) మేజర్‌న్యూస్ఃమండల పరిదిలోని కొరటికల్ గ్రామములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్ధులకు మధ్యాహ్న బోజన వంటశాలలేక అనేక ఇబ్బందులు తలెత్తుతున్న సందర్బంను చూసి, ఉపాధ్యాయులు భిక్షం పెద్ది సత్త య్య జ్ఞాపకార్ధం తనవంతుగా రూ॥16 వేలతో రేకుల షేడ్‌ను నిర్మించారు.ఈ సందర్బంగా దాత ఉపాధ్యాయులు బిక్షం ను పాఠశాల ఎచ్ఎం వెంకన్న, ఉపాధ్యా యులు అభినందనలు తెల్పారు. అలాగు ననే పాఠశాల అబివృద్దికి పూర్వ విద్యా ర్ధులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమములో చైర్మన్ సత్యలక్ష్మి, ఉపాధ్యాయులు స్వామి, రవి, వరప్రసాద్, అనురాధ,వెంకటెశం పాల్గోన్నారు.

# రుణమాఫీ పై టిఆర్ఎస్ నేతలు ధర్నా చేయడం సిగ్గుచేటు



కోదాడ, మేజర్‌న్యూస్ : 10 సంవత్సరాల బారాసపాలనలో లక్ష రుణమాఫీ కూడా చేయలేని వాళ్లు, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రెండు లక్షల రుణమాఫీ చేస్తే ఎవరికో కొంతమందికి పడనందుకు రాజకీయం చేసి ధర్నాలు చేయడం సిగ్గుచేటని నడిగూడెం మండల పార్టీ అధ్యక్షుడు బూత్కూరు వెంకటరెడ్డి విమర్శించారు. సోమ వారం నడిగూడెం మండలం కేంద్రంలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులందరికీ రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, చిన్నచిన్న తప్పిదాలను తొలగించాలని అధికారులను ఇప్పటికే ఆదేశిం చారని, దిగజారి బారాస నాయకులు చేస్తున్న ఆందోళన ప్రజలు గమనిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో దున్న శ్రీనివాస్, ఏపూరి సుధీర్, బాణాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మిషిన్ పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా కామినేని వైద్య విద్యార్ధులకు అవగాహన సదస్సు

*(మొదటిపేజీ తరువాయి)*

ఒక్కరు భాగస్వాములు కావాలని, గంజాయి రహిత సమాజమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు భాగస్వాములు కావలని పిలుపునిచ్చారు. డ్రగ్స్‌కి బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని, కష్టపడి చదివ ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు. కళాశాలలో యాంటీ డ్రగ్ కమిటీ ఏర్పాటు చేసి మాదకద్రవ్యాలు నిర్మూలనుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. గంజాయి, మాదక ద్రవ్యాల పైన ఉక్కు పాదం మోపుతున్నామని ఎవరైనా క్రయ విక్రయాలు, సేవించిన టోల్‌ఫ్రీ నెం. 8712670266కి సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, సైబర్ క్రైమ్ డిఎస్పి లక్ష్మి నారాయణ, షీ టీమ్ ఇంచార్జీ సిఐ కరుణాకర్, సిఐ నార్కట్‌పల్లి నాగరాజు, నార్కట్‌పల్లి ఎస్సై క్రాంతి కుమార్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బాబా సాహెబ్ కాడగి, డెంటల్ ప్రిన్సిపల్ డాక్టర్ మహేష్, అడ్మినిస్ట్రేటివ్ డాక్టర్ రంగారావు, అకాడమికి డాక్టర్ సుధీర్ బాబు, మెడికల్ సూపరిండెంట్ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



సూర్య



# మరణించిన కుటుంబ సభ్యులను పరామార్శించిన ఎమ్మెల్యే



భువనగిరి మేజర్‌న్యూస్ః మండల పరిధిలోని నందనం గ్రామములో గత రెండు రోజుల క్రితం గుండెపోటుతో మరణించిన మట్ట పారిజాత కటుంబ సభ్యులను పరామార్శించిన,కటుంబ సభ్యులకు ధైర్యంతో ఉండాలని తెల్పారు. ముందుగా మట్ట పారిజాత చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నొవాళ్ళులు అర్పించారు. ఈ కార్యక్రమములో పలువురు నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

# సెప్టెంబర్ 1న నిర్వహించే చైతన్య యాత్రను విజయవంతం చేయాలి

### ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్



వలిగొండ, మేజర్‌న్యూస్ : తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ సెప్టెంబర్ ఒకటవ తారీఖున భువనగిరిలో రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం బైకు ర్యాలీ ఉంటుందని వలిగొండ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు మారగోని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ చేతన యాత్రలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొట్లాడిన ప్రతి ఉద్యమ కారుడు చైతన్య యాత్రలో పాల్గొని విజయ వంతం చేయాలని ఆయన కోరారు.

### బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ అధ్యక్షులు

# లాల్‌సింగ్ ఆర్యకు సన్మానం

### నకరికంటి మొగులయ్య

రామన్నపేట, మేజర్‌న్యూస్ : ఢిల్లీ బిజెపి కార్యాలయంలో శుక్రవారం జరిగిన ఎస్సీ మోర్చా జాతీయ కార్యవర్గ సమావేశంలో ఎస్సీ మోర్చా జాతీయ అధ్యక్షులు లాల్ సింగ్ ఆర్యను, బిజెపి రాష్ట్ర ఎస్పీ మోర్చా ప్రధాన కార్యదర్శి నకరికంటి మొగులయ్య శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొండేటి శ్రీధర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి క్రాంతి కిరణ్ కుమార్, కుమ్మరి శంకర్, కాజీపేట శివాజీ పాల్గొన్నారు.



### హైదరాబాద్ ఇంటర్నేషనల్ స్కూల్

# యాజమాన్యం పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

### ఎస్ఎఫ్ఐ దామరచర్ల మండల కార్యదర్శి ధీరావత్ వీరన్న నాయక్




దామరచర్ల మేజర్ న్యూస్ః ఎస్ఎఫ్ఐ దామరచర్ల మండల కమిటీ, విద్యార్థుల తల్లిదండ్రుల ఆధ్వర్యంలో దామరచర్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన హైదరాబాద్ ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని వాడపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ దామరచర్ల మండల కార్యదర్శి ధీరావత్ వీరన్న నాయక్ మాట్లాడుతూ గత విద్యా సంవత్సరంలో హ్యాదరాబాద్ ఇంటర్నేషనల్ స్కూల్‌ను దామచర్లలో స్థాపించడం జరిగిందని, ఈ సంవత్సరం విద్యార్థుల తల్లిదండ్రులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా వారి దగ్గర నుండి సుమారు 5 లక్షల రూపాయలు చెల్లించుకొని ఈ విద్యాసంవత్సరం ప్రారంభమై 3 నెలలు అవుతున్నా ఎలాంటి సమాచారం ఇవ్వకుండా స్కూల్‌కి తాళాలు వేసి పారిపోవడం జరిగిందని విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేయడంతో వారు ఎస్ఎఫ్ఐ దామరచర్ల వారి సహకారంతో వాడాపల్లి పోలీస్ స్టేష్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు హైదరాబాద్ ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేసి వారికి సత్వర న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఎస్ఎఫ్ఐ నాయకులు లక్ష్మి నారాయణ, గణేష్, కుమార్, సాంబ, మేషియా నాయక్, పద్మ, అనిత, ఉమా, శిరీష, విష్ణు, రాహుల్, సాగర్ పాల్గొన్నారు.

# అడ్డు అదుపులేని కరెంటు కోతలకు స్వస్తి పలకండి

### ప్రజలకు జవాబుదారితనంగా లేని లైన్‌మెన్ల పట్ల చర్యలు తీసుకోండి

### ఉద్యోగం ఇష్టం లేకపోతే రాజీనామా చేయండి

నేరేడుచర్ల మేజర్ న్యూస్ః నేరేడుచర్ల పట్టణ, పరిసర గ్రామాల ప్రజలు అడ్డు అదుపు లేకుండా కరెంటు కోతలతో ప్రజలు ఉక్కిరిబిక్కికి అవుతున్నారని కరెంటు కోతలు నివారించేందుకు ట్రాన్స్‌కో ఏఈ చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజప్తి చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ అసలే తీవ్రమైన ఉక్కపోతతో ప్రజలు అల్లాడుతున్నారని, విపరీతమైన దోమల వల్ల చికన్‌గున్యా, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు ప్రబలి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఓ పక్క ప్రభుత్వ దవాఖానాల్లో సరైన వైద్యం మందులు ల్యాబ్‌లు అందుబాటులో లేక ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తుంటే టెస్టుల పేరిట మందుల పేరిట వేలాది రూపాయలు దోపిడి చేస్తున్నారన్నారు. నేరేడుచర్ల పట్టణంలో చిరుజల్లులు పడిన కరెంటు కోతలు విధిస్తున్నారని గతం వారం రోజులుగా 25 సార్ల వరకు కరెంటు కోతలు విధించారన్నారు. జాతీలు తీసుకోని ప్రజలకు సర్వీసు అందించలేని ఉద్యోగులు రాజీనామా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కత్తి శ్రీనివాస్ రెడ్డి, ఊదర వెంకన్న, లక్ష్మి, కటికోల వెంకన్న, కొండా నవీన్ పాల్గొన్నారు.



# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు



నేరేడుచర్ల మేజర్ న్యూస్ః నేరేడుచర్ల మండలం దిర్శించర్ల ప్రాథమిక పాఠశాల నందు లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ద్వారా విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్సిల్, పెన్నులు, పంపిణీ చేశారు. దాత బీఆర్ఎస్ నాయకులు రాపోలు నవీన్ కుమార్ ద్వారా సుమారుగా 60 మంది విద్యార్థినీ విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు జీలకర్ర రామస్వామి మాట్లాడుతూ బాలల చేతిలోనే దేశ భవిష్యత్తు ఉందని, వారిని కంటికి రెప్పలా కాపాడుకోవాలని సూచించారు. బాలలు విద్యపై అధిక శ్రద్ధ చూపాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతోందని కానీ వారికి కావాల్సిన అవసరాలు తీరిస్తే చదువులో అద్భుతాలు చేసి చూపిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి, జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, క్లబ్ సెక్రటీరి సైదిరెడ్డి, క్లబ్ సభ్యులు చిత్రం విశ్వనాథ్, కర్రి సతీష్ రెడ్డి, తక్కెళ్ల నాగార్జున, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# వ్యాసరచన వకృత్వ పోటీలు

నడిగూడెం, మేజర్ న్యూస్ : సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం కేంద్రంలో జెడ్ పి హెచ్ ఎస్ నడిగూడెం పాఠశాలలో మండలంలోని అన్ని పాఠశాలలో 8,9,10 తరగతులు చదివే విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ పోటీలను నిర్వహించారు,ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని,విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. వ్యాసరచన పోటీలో ప్రధమ బహుమతి కరివిరాల ఆదర్శ పాఠశాలకు చెందిన ఎ.తనుశ్రీ ద్వితీయ బహుమతి గురుకుల పాఠశాల నడిగూడెంకు చెందినటి.ప్రసన్నా, వకృత్వ పోటీలలో ప్రధమ బహుమతి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని పి.కృష్ణవేణి, తృతీయ బహుమతి కరివిరాల ఆదర్శ పాఠశాల విద్యార్థి షేక్.భాషిరత్ నతిష,లు గెలుపొంది బహుమతులు పొందారు. వీరు 27 ఆగస్టు 2024 రోజున జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు హాజరుకావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్పీలు నందిగామ రామారావు రాజుల గురుస్వామి ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, మూర్తి,అహల్య దేవి, మీరాజుద్దీన్, కత్తి వెంకటేశ్వర్లు, సిరాజుద్దీన్, కృష్ణ కోటయ్య,మధు పాల్గొన్నారు.

# రుణమాఫీ పై బిఆర్ఎస్ నాయకులు ధర్నాలు చేయడం హాస్యాస్పదం:బి.వి.ఆర్

నడిగూడెం, మేజర్‌న్యూస్ : రైతు రుణమాఫీ పై బిఆర్ఎస్ నాయకులు ధర్నాలు చేయడం హాస్యాస్పదమని కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాత్రికేయుల సమావేశంలో ఆయన .శుక్రవారం మండల కేంద్రంలో పార్టీ నాయకులతో కలిసి పాత్రికేయల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రుణమాఫీ పైన బిఆర్ఎస్ నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తునాన్నరని ఎన్నికల మెనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రైతుల కళ్ళల్లో ఆనందం వ్యక్తం అవుతుంది అది చూసి బిఆర్ఎస్ నాయకులు తట్టుకోలేక కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం పైన దుష్ప్రచారం చేస్తున్నారన్నారు .రైతులు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేసి చూపిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. గత బిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలు రైతులను నట్టేట ముంచాయని లక్ష రూపాయల రుణ మాఫీ చేయడానికి నాలుగు సంవత్సరాలు టైం తీసుకొని రైతులందరికి రుణమాఫీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కావాలని బిఆర్ఎస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించి వారి ఉనికిని కాపాడుకోవడం కోసం రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాల అభివృద్ధి చేస్తున్న ఘనత మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి లకే దక్కుతుందన్నారు. నడిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయ నూతన భవనంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో అంగన్వాడి కేంద్రాలకు నూతన భవనాలకు నిధులు మంజూరు చేయడం పట్ల మంత్రికి ఎమ్మెల్యేకి ప్రత్యేకంగా కృతజతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు దున్న శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి వేపూరి సుధీర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మెక్క బిక్షపతి, బాణాల నాగరాజు, విజయ రామారావు, దున్న లింగయ్య, దున్న నాగరాజు , వెంకటరెడ్డి బాణాల సతీష్, దున్న శ్రీకాంత్, దున్నా నాగరాజు శ్యాము ఎం విజయ్ డి శ్రీను, తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శి పల్లపు నాగేశ్వరరావు రైతులు పాల్గొన్నారు..

# బాషా మార్చుకో భూపాల్ రెడ్డి : గుమ్మల వార్నింగ్

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నిరంతరం పేద ప్రజల సంక్షేమం కోసం పాటుపడే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని విమర్శించే స్థాయి, అర్హత నల్గొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డికి లేదని నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, నల్లగొండ, తిప్పర్తి, కనగల్ మాజీ జడ్పీటీసీలు వంగూరి లక్ష్మయ్య, పాశం రామ్ రెడ్డి, నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పై ఆయన చేసిన వ్యక్తిగత విమర్శనులను తీవ్రంగా ఖండించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై మరోసారి వ్యక్తిగత దూషణలు చేస్తే కంచర్ల భూపాల్ రెడ్డిని ఉరికిచ్చి కొడతామని హెచ్చరించారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు, అదేవిధంగా క్లాక్ టవర్‌లో జరిగిన బీఆర్‌ఎస్ పార్టీ ధర్నా కార్యక్రమంలో కంచర్ల భూపాల్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై నోటి దురుసుతో ఇష్టం వచ్చినట్లుగా వచ్చినట్టుగా మాట్లాడాడని ధ్వజమెత్తారు. నల్గొండ పట్టణంలో అక్రమంగా కట్టిన బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం సంగతి ప్రభుత్వ అధికారులు చూసుకుంటారని అన్నారు. ప్రజాస్వామ్యంలో మాట్లాడే హక్కు, ధర్నాలు చేసుకునే హక్కు ఉంటుంది కానీ స్థాయిని మరిచి మంత్రి కోమటిరెడ్డిని విమర్శిస్తే బట్టలూడదీసి కొడతామని స్పష్టం చేశారు. అధికారంలో లేనప్పుడు కూడా తాము ప్రజల పక్షాన పనిచేస్తూ ఎలాంటి కేసులకు భయపడలేదని పేర్కొన్నారు. నిరంతరం పేద ప్రజల సంక్షేమం,అభివృద్ధితో పాటు సొంత ఖర్చులతో ఎన్నో కార్యక్రమాలు చేస్తున్న



మంత్రిపై నోటికొచ్చినట్టు మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. గత ఐదు సంవత్సరాలుగా అధికారంలో ఉన్న కంచర్ల భూపాల్ రెడ్డి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏమి లేదని పేర్కొన్నారు. ఒక్క రోడ్డు వేసి మొత్తం అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకున్నారని ఆరోపించారు. నల్గొండ నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి రోడ్లు వేయించింది.. సబ్ స్టేషన్లు నిర్మించింది.. కాలువలు నిర్మించింది మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డినేని స్పష్టం చేశారు. గతంలో నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, ఎంపీగా, ఇప్పుడు మంత్రిగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాడని అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత నల్గొండ నియోజకవర్గంలో రోడ్ల కోసమే రూ.350 కోట్లు కేటాయించాడని అన్నారు. ఇంకా ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాడని పేర్కొన్నారు. కంచర్ల భూపాల్ రెడ్డి మతి స్థిమితం కోల్పోయి మంత్రి కోమటిరెడ్డిపై నోటికి వచ్చినట్లు, వ్యక్తిగతంగా మాట్లాడుతున్నాడని, మరోసారి ఇదేవిధంగా వ్యవహరిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కొక తప్పదని హెచ్చరించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు 54 వేల ఓట్ల మెజార్టీతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని గెలిపించి భూపాల్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పిన ఇంకా సిగ్గు రాలేదని విమర్శించారు. ఆయన నోటి దుర్సువలన ప్రజలు, ఎంతోమంది పార్టీ నేతలు దూరమైన ఇంకా తన వైఖరి మార్చుకోలేదని వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా ఆయన తన భాష మార్చుకోవాలని హితువు పలికారు. కాంగ్రెస్ గుండాలు, రౌడీలు అంటూ సంబోధిస్తున్నాడని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నల్లగొండ నియోజకవర్గంలో ఎక్కడా కూడా ఘర్షణలు చోటు చేసుకున్న దాఖలాలు లేవని స్పష్టం చేశారు. కంచర్ల భూపాల్ రెడ్డి తన నోటి దురుసుతో అందరినీ దూరం చేసుకున్నాడని, పోలీస్ వ్యవస్థను అడ్డం పెట్టుకొని కక్షపూరితంగా ఎందరినో కొట్టించాడని విమర్శించారు. ప్రజల చీత్కరానికి గురైన కంచర్ల ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకోవాలని లేనిపక్షంలో కాంగ్రెస్ కార్యకర్తల చేతిలో గుణపాఠం తప్పదన్నారు. ఈ విలేకరుల సమావేశంలో డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, మాజీ ఎంపీపీ మనిమద్దే సుమన్, కౌన్సిలర్లు ఖయ్యూం బేగ్, కేసాని వేణుగోపాల్ రెడ్డి, జూలకంటి శ్రీనివాస్, ఏర్పుల రవి, కాంగ్రెస్ నాయకులు కత్తుల కోటి, వంగాల అనిల్ రెడ్డి, గురిజ వెంకన్న, నాగేశ్వర్ రావు, జూలకంటి సైదిరెడ్డి,గాలి నాగరాజు, వెంకన్న, గణేష్, మామిడి కార్తీక్, పోలే జయకుమార్, గిరి, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మునిపంపుల-లక్ష్మాపురం

## బిటి రోడ్డు నిర్మించాలి

### యండి జహంగీర్ సిపియం జిల్లా కార్యదర్శి

### రోడ్డు కోసం సిపియం ఆద్వర్యంలో రిలే నిరహారదీక్షలు




రామన్నపేట, మేజర్‌న్యూస్ : అస్థవ్యస్థంగా మారి కనీసం నడవలేని దుస్థితిలో ఉన్న మునిపంపుల నుండి లక్ష్మాపురం మట్టి రోడ్డును బిటి రోడ్డుగా మార్చి ప్రజల సమస్యను పరిష్కరించాలని, సిపియం జిల్లా కార్య దర్శి యండి జహంగీర్ అన్నారు. శుక్రవారం సిపియం మునిపంపుల గ్రామ శాఖ ఆద్వర్యంలో మునిపంపుల నుండి లక్ష్మాపురం వరకు శాశ్వతపరిష్కారంకై రోడ్డు నిర్మాణం చేయాలని, చేపట్టిన రిలే నిరహారదీక్ష ప్రాంరభంకు, యండి జహంగీర్ విచ్చేసి దీక్షలో కూర్చున్న నాయకులకు దండలు వేసి ప్రారంభించి అనంతరం మాట్లాడుతూ, నిత్యం వేలాది మంది నడిచే ఈ ప్రదాన రహదారి దశాబ్దాలుగా మట్టి రోడ్డు వర్షాలకు దెబ్బతిని గుంతల మయంగా మారి ప్రయాణాలు నరక కూపంగా మారు తుందని గ్రామ మదిర గూడం అయిన బోటిమీద గూడం ప్రజలు గ్రామంలోకి అవసరాల నిమిత్తం రావాలంటే బురదతో సావాసం చేయాల్సిందేనని ఆయన అన్నారు. రైతులు, వ్యవసాయ కార్మికులు, గీత కార్మికులు, మత్స్య కారులు ప్రతి రోజు ఈ రహదారి వెంట నడవాల్సిందేనని అత్యవసర పరిస్థితిలో అంబూలెన్స్ రావాలన్నా,పాఠశాల విద్యార్థుల కు బస్సు రావాలన్నా వచ్చే పరిస్థితి లేదని అనేక సంవత్సరాలుగా ప్రజలు పోరాడుతున్నా పాలకులు పెడ చెవిన పెడుతూ రోడ్డు వేయ కుండా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారని ప్రజలు ప్రశ్నించినప్పుడల్లా గుంతల్లో తాత్కాలికంగా మట్టి పోయించి చేతులు దులుపుకుంటున్నారు బిటి రోడ్డు మాత్రం వేయడం లేదని ఆయన అన్నారు. తీవ్రమైన ప్రజా సమస్యపట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం తగదని వెంటనే బిటి రోడ్డుకు నిధులు మంజూరు చేసి సమస్య పరిష్కరించాలని, సంబందిత అధికారులు దీక్షా శిభిరంవద్దకు వచ్చి సమస్య పరిష్కరించకటే ఉద్యమం ఉదృతమవుతుందని, యండి జహంగీర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం జిల్లా కమిటి సభ్యులు జల్లల పెంటయ్య,మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,మండల కమిటి సభ్యులు కల్లూరి నగేష్, జంపాల అండాలు,శాఖ కార్యదర్శి తొలుపునూరి శ్రీనివాస్, నాయకులు జోగుల శ్రీనివాస్,తాళ్ళపల్లి జితేందర్,నోముల రమేష్,తొలుపునూరి చంద్రశేఖర్, గంటెపాక శివ కుమార్,భూడిధ భిక్షం,జంపాల ఉమాపతి, మేడి బాషయ్య,అప్పం సురేందర్, సిరిశాల యాదగిరి,తుర్కపల్లి నరేష్, ఆకుల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రూణమఫీ కోసం రైతు మృతి



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని ఇస్కిళ్ళ గ్రామానికి చెందిన పొలిమేర గోపాల్, మునిపంపుల ఆంధ్రాబ్యాంక్‌లో మూడు ఎకరాల 45 గుంటల పొలానికి 1,30 వేలు రుణ మాఫీ అయింది, నూతన లోన్ కోసం బ్యాంకు అధికారుల చుట్టూ తిరగగా తనకు వయసు ఎక్కువగా ఉన్నది మీ కుటుంబ సభ్యుల తీసుకు నిరా అని చెప్పగలరని, చాలా సార్లు బ్యాంకు చూట్టూ తిరిగిన తరువాత 40 వేల లోన్ మంజూరు చేయడంతో అతనుకు 2 లక్షలు లోన్ ఇవ్వనందున మనోవేదనకు గురై గోపాల్ బ్యాంకు లోనే మృతి చెందారని మృతిని కుటుంబ సభ్యులు తెలిపారు. చనిపోయాడు, జరిగిందని కుటుంబ సభ్యులు తెలిపినారు అతను చనిపోయిన తర్వాత బ్యాంకు అధికారి 80వేల లోను మంజూరు చేశారు. అంత్యక్రియల కోసం 40వేలు తర్వాత 40 వేల రూపాయలు ఇస్తానని, బ్యాంకు అధికారులు హామీఇచ్చారని, మృతిని కుటుంబ సభ్యులు తెలిపారు.

# నిజాయితీ నిరూపించుకోవాలి

మిర్యాలగూడ, మేజర్‌న్యూస్ : యురేనియం తవ్వకాలపై ముఖ్యమంత్రి మూడ్రోజుల క్రితం నోరు విప్పారు. నల్లమలలోనే కాదు రాష్ట్రంలో ఎక్కడా యురేనియం తవ్వకాలకు అనుమతీయబోమని స్పష్టం చేశారు. ఈ మేరకు రాష్ట్ర ఉభయసభల్లో ఏకవాక్య తీర్మానాన్ని ఆమోదించారు. ఈ సందర్భంగా సీఎం మరో అంశాన్ని ప్రస్తావిస్తూ ప్రత్యేకరాష్ట్రం ఏర్పడ్డనాటి నుంచీ ఎవరికీ, ఏవిధమైన అనుమతులూ యివ్వలేదన్నారు. ఇక మీదట ఇవ్వబో మనీ తెలిపారు. ఆలస్యంగానైనా సీఎం స్పందించడం, ప్రభుత్వ వైఖరి చెప్పడం శుభపరిణామం. రాష్ట్రాన్ని చుట్టు ముట్టిన యురేనియం ముప్పుపై పోరు చేస్తున్న జనావళికి ఈ పరిణామాలు నైతికబలాన్నిస్తాయ నడంలో సందేహం లేదు. అదే సందర్భంలో ఇక అంతా రాష్ట్ర సర్కారే చూసుకుంటుందిలే.. అనే భ్రమలూ అక్కర్లేదని పర్యావరణ వేత్తలూ రాజకీయ విశ్లేషకులూ హెచ్చరిస్తున్నారు. అందుకని ఇప్పటికిప్పుడే ప్రభుత్వాన్ని అనుమానించలేం. కానీ ఆ వైపు సర్కారు నుంచి ఆచరణాత్మక అడుగులు అవసరం. ఈ ప్రకటనలకు మూడ్రోజుల ముందూ తర్వాతా కేంద్రం తన పని తాను చేసుకుపోతూనే ఉన్నది. 'సేవ్ నల్లమల' పేరుతో బయటా, సోషల్‌మీడియా వేదికగానూ వ్యక్తమవుతున్న నిరసనలను ఖాతరు చేయడం లేదు. అందుకు రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థలు(అటవీ, పర్యావరణ, మైనింగ్) అవసరమైన సాయం చేస్తూనే ఉన్నాయి. సమస్య రాష్ట్రమంతా రగులుతున్న ఈ దశలో ముఖ్యమంత్రికి తెలియకుండా ఈ పని జరుగుతున్నదను కోలేం. ఉభయ సభల్లో ఏకగ్రీవ తీర్మానం చేసిన రోజు కూడా యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (యూసీఐఎల్) బృందం అధికారులు నాగర్‌కర్నూల్ సందర్శించారు. స్వయంగా యూసీఐఎల్ లోగోతో ఉన్న వాహనంలోనే ఢిల్లీ నుంచి అధికారులు ఇక్కడ కాలుమోపారు. అటకాయించి నిలదీసిన ఆందోళనకారులకు, ప్రశ్నించిన మీడియాకు మాత్రం మొక్కలు, తొక్కలకోసమొచ్చామని బుకాయించారు. ఆయుర్వేద మందుల తయారీకవసరమయ్యే మొక్కల పరిశీలన, పరిశోధనలు చేస్తున్నట్టు నమ్మబలికారు. ఆ మరుసటి రోజు కూడా ఈ ప్రాంతంలో కేంద్రానికి చెందిన ఓ హెలికాప్టర్ ఏరియల్ సర్వే చేసిందని స్థానికులు చెబుతున్నారు. వెయ్యిమీటర్ల లోతులో వేసిన బోర్ల నుంచి నీళ్లూ మట్టి నమూనాలు సేకరిస్తున్నారు. భూ సేకరణకు రహస్య సర్వేలు కొనసాగుతూనే ఉన్నాయి. కేంద్రం నిరంకుశంగా వ్యవహరిస్తున్నదని, ఏకపక్షంగా పోతున్నదని ఐదేండ్ల పాలనలో అర్థమైంది. రాజ్యాంగ వ్యవస్థల్ని నిర్వీర్యం చేసింది. కార్పొరేట్ అనుకూల విధానాలను మరింత వేగంగా అమలు చేసింది. ఫలితంగానే దేశ ప్రజలు నేడు మాంద్యంలోకి నెట్టబడ్డారు. తాజాగా యురేనియం తవ్వకాలూ వారి ప్రయోజనాల కోసమేనని ప్రజలూ రాష్ట్ర ప్రభుత్వమూ గ్రహించాలి. భూమి లోపల ఉన్న ఈ అణుధార్మిక పదార్థం ఓసారి బయటకొస్తే సంభవించే ముప్పును ఎవ్వరూ ఆపలేరు. యురేనియం అనుభవాలను ప్రత్యక్షంగా చవిచూసిన ధనిక దేశాలు వాటి తవ్వకాల నుంచి క్రమంగా తప్పుకుంటున్నాయి. అగ్రరాజ్యం అమెరికా కూడా 1982 తర్వాత ఈ తవ్వకాలను దాదాపు నిలిపేసింది. తవ్వకాలకు వ్యతిరేకంగా ఆ దేశంలో పెద్దఎత్తున ఉద్యమాలూ సాగాయి.

# నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రిలో కుర్చీలో ప్రసవం సంఘటనపై పూర్తి విచారణ

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నట్లు తెలిపారు. నల్గొండ జిల్లా నేరేడుగొమ్ము మండలానికి చెందిన నల్లవెల్లి అశ్విని గురువారం రాత్రి 10 గంటల సమయంలో దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి ప్రసవానికి వెళ్లిన సందర్భంలో అక్కడ డాక్టర్ లేనందున డ్యూటీలో ఉన్న నర్సులు అంబులెన్స్‌ను ఏర్పాటు చేసి నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి పంపిచినట్లు తెలిసిందని వెల్లడించారు. అశ్విని నల్గొండ ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రికి 12.30 గంటలకు వచ్చిందని ఆ సమయంలో డ్యూటీలో ఉన్న డాక్టర్ నిఖిత, డ్యూటీలో ఉన్న నర్సులు అశ్వినిని పరీక్షించి ప్రసవానికి ఇంకా సమయం ఉందని నడవమని చెప్పారని తెలిపారు. నొప్పి రావడంతో అక్కడే కూర్చున్న కుర్చీలో వెంటనే ప్రసవం అయి బిడ్డ బయటకు వచ్చేసిందని, అక్కడే ఉన్న అశ్విని తల్లి బిడ్డను గట్టిగా పట్టుకుని వెంటనే డాక్టర్‌ను పిలువగా నర్సులు వచ్చి సేవలందించారని తెలిపారు. అయితా ఇలాంటి సమయంలో అనుభవం ఉన్న వారి సహాయం లేకుండా నడవమని చెప్పడం వలనే ఈ సంఘటన జరిగినట్లు గుర్తించామని దీనికి బాధ్యులైన డ్యూటీ డాక్టర్ నిఖిత, స్టాఫ్ నర్సులు ఉమ, పద్మ, సుజాతలకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. దీనిపై వారి సమాధానం వచ్చిన తర్వాత చర్యలు తీసుకుంటామని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటలను పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అంతేగాక గురువారం డ్యూటీలో ఉండాల్సిన దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి డ్యూటీ డాక్టర్ శాంతి స్వరూప డ్యూటీలో ఉండకపోగా అందుబాటులో లేకపోవడం, ఈ విషయమై నర్సులు మాట్లాడగా అనస్తేసియా, డాక్టర్ లేనందున గర్భిణీని ప్రసవం కోసం నల్గొండ పంపించినట్లు తెలిపారని, ఈ విషయంలో నిర్లక్ష్యం వహించిన డాక్టర్ శాంతి స్వరూపతో పాటు విధుల్లో ఉన్న స్టాఫ్ నర్సులు విజయలక్ష్మి, సైదమ్మ, మౌనిక, సరితలను సస్పెండ్ చేయాలని డిసిహెచ్ఎస్‌ను ఆదేశించడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రసవాలు జరగాలన్నదే ప్రభుత్వ ఆశయమని, ప్రసవాల విషయంలో ఎవరైరా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# వివక్ష లేని సమాజం కోసం

సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి. కులం, మతం, మూఢనమ్మకాలు, సంప్రదాయాలు, ఇలా వీటన్నింటి వల్ల తల్లిదండ్రులు, కులపెద్దలు పిల్లల ఇష్టాలను అంగీకరించడం లేదు. రోజురోజుకు సమాజంలో కుల సమస్య పెరిగిపోతుంది. అందుకే ఈ హత్యలు జరుగుతున్నాయి.

ఈ వివాహాల వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు?

మొదట తల్లిదండ్రులు ఆమె ప్రేమను అంగీకరించరు. ఇంట్లో వాళ్ళ ఇష్టాన్ని కాదని పెండ్లి చేసుకుంటే ఇల్లు వదిలి వెళ్ళిపోవాలి. సమాజం కూడా అమ్మాయి నిర్ణయాన్ని స్వాగతించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కరికైనా ఉద్యోగం లేకపోతే బతకడం కష్టం. ఆర్థిక ఇబ్బందులు వస్తాయి. ఈ ప్రభావం అమ్మాయిలపైనే ఎక్కువగా ఉంటుంది.

అసలు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం అమ్మాయిలకు ఎంత వరకు ఉందంటారు?

ఈ పితృస్వామ్య సమాజంలో ఆడపిల్లతో పాటే ఆంక్షలు, కట్టుబాట్లు కూడా పుడతాయి. ఎలాంటి బట్టలు వేసుకోవాలి?, ఎలా మాట్లాడాలి?, ఏం తినాలి?, ఎంత తినాలి? వరకు అన్నీ ఆంక్షలే. పెండ్లి సంబంధం వస్తే 'ఈ అబ్బాయి నాకు ఇష్టం లేదు' అని అంటే 'నోరుమూసుకో ఇంకెవరికీ చెప్పకు, నీ చెల్లెళ్ళకు పెండ్లి కాదు' అంటారు. రాజ్యాంగం ప్రకారం వివాహానికి సంబంధించి సమ్మతి హక్కు అమ్మాయికి ఉంది. కానీ దాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. అమ్మాయికి జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ కల్పించాలి.

తల్లి ఇంటి పేరు, కులం పెట్టుకోవడంలో ఎన్నో ఆటంకాలు ఉన్నాయి. దీని గురించి మీరేమంటారు?

ఏ బిడ్డకైనా తల్లి ఒక వాస్తవం, తండ్రి ఓ నమ్మకం. తొమ్మిది నెలలు మోసిన తల్లి కులం బిడ్డకు వర్తించదంటారు. ఇది సరైనది కాదు. గతంలో స్కూల్లో తండ్రిపేరే అడిగేవారు. కానీ మహిళా ఉద్యమాల ఫలితంగా తల్లిపేరు కూడా చేర్చు కోగ లిగాం. అలాగే ఓ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పిల్లలు తల్లిదండ్రుల కులాల్లో తమకు ఇష్టమైన ఏ కులాన్నైనా పెట్టుకోవచ్చు. మొదటి నుంచి మానవీయ విలువలతో పెరిగారు. మీ బాల్యం ఎలా గడిచింది? మాది మిర్యాలగూడ. అక్కడే పుట్టి, పెరిగాను. అమ్మ విరాటమ్మ, నాన్న రామచంద్రయ్య. ఇద్దరూ వ్యవసాయం చేస్తారు. అమ్మ చాలా కష్టపడేది. మా ఇంట్లో అన్ని కులాల వారినీ సమానంగా చూసేవారు. మేము ఎనిమిది మంది సంతానం. మా అమ్మ చదువు కోలేదు. నాన్న కొద్దిగా చదువుకు న్నారు. కానీ.. సామాజిక అవగాహనతో మమ్మల్ని చదివించారు. అయితే పదో తరగతి పూర్తి కాగానే ఆడపిల్లకు పెండ్లి చేయాలి అని భావించే పల్లెటూరు మాది. నాకూ అలాగే చేయాలనుకున్నారు. అయితే నేను ఒప్పుకోలేదు. స్కూల్ టాపర్ కావడంతో అన్నయ్యలు సపోర్ట్ ఇచ్చి ఇంటర్‌లో చేర్చారు. తర్వాత ఖమ్మంలో మా అన్నయ్య ఇంట్లో ఉండి అక్కడే డిగ్రీ చేశాను. మళ్ళీ ఇంటికి వెళితే పెండ్లి చేస్తారని అటునుంచి అటే స్నేహితులతో కలిసి హైదరాబాద్ వెళ్ళి పీజీకి ఎన్‌ట్రన్స్ రాశాను. మా ఊరి నుంచి ఎంట్రన్స్ రాసిన వారిలో యూనివర్సిటీలో సీటు వచ్చింది నాకొక్కదానికే. దాంతో ఊళ్ళో అందరూ మెచ్చుకున్నారు. దాంతో అమ్మానాన్నలు గర్వపడ్డారు. నేను ధైర్యం చేసి ఇంటికి వెళ్ళి డబ్బులు తెచ్చుకుని పీజీ పొలిటికల్ సైన్స్‌లో చేరాను. అలా మా కుటుంబంలో ఉన్నత విద్యను చదవిన మొదటి ఆడపిల్లను నేనే.

టీచింగ్‌వైపుకు ఎందుకు వచ్చారు?

పీజీ పూర్తి చేసిన తర్వాత బ్యాంక్ ఉద్యోగం కూడా వచ్చింది. కానీ ఆ టేబుల్ వర్క్ చేయడానికి మనసు అంగీకరించలేదు. ఎమ్‌ఫిల్‌లో చేరాను. తర్వాత 'మహిళా నాయకత్వం' అనే అంశంపై పీహెచ్‌డీ చేశాను. ఎప్పటికైనా అవినీతి ఉండని జాబ్ చేయా లనుకున్నాను. అప్పట్లో అలాంటి జాబ్ టీచింగ్. దాంతో ఇక టీచింగ్ చేయాలని నిర్ణయించుకున్నాను. ఈ వృత్తిలోకి వచ్చిన తర్వాత యంగ్ టీచర్, బెస్ట్ టీచర్ అవార్డు తీసుకున్నాను. 2002లో ప్రొఫెసర్‌గా, తర్వాత ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహించాను.

మరి యాక్టివిస్టుగా ఎలా మారారు?

విద్యార్థినిగా లేడిస్ హాస్టల్ వార్డెన్‌గా బాధ్యతలు చూసేదాన్ని. అక్కడే అనేక విద్యార్థి సంఘాలతో పరిచయాలు ఏర్పడ్డాయి. మా హాస్టల్లో పని చేసే వర్కర్లు ఉండే బస్తీలకు వెళ్ళి వాళ్ళకు అక్షరాలు నేర్పించేవాళ్ళం. యూనివర్సిటీలో ఏ అన్యాయం జరిగినా వ్యతిరేకించేవాళ్ళం. సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం చేసేవాళ్ళం. జెండర్ సమస్యపై, సేవ్ గర్ల్ చైల్డ్ లాంటి ఎన్నో కార్యక్రమాలు చేశాం. ఉమెన్స్ స్టడీ సెంటర్ డైరెక్టర్‌గా మరెన్నో కార్యక్రమాలు చేశాం. ముఖ్యంగా అమ్మాయిలకు లీగల్, సోషల్ కౌన్సెలింగ్ ఇచ్చేవాళ్ళం.

మీదీ కులాంతర వివాహమే కదా, ఏమైనా సమస్యలు ఎదుర్కొన్నారా?

సమస్యలేమీ లేవు. మా వారి పేరు శివాజీ. ఆయన నాతో పాటు పీహెచ్‌డీలో చేశారు. దండలు కూడా మార్చుకోకుండా రిజిష్టర్ ఆఫీస్‌కు వెళ్ళి సంతకాలు పెట్టి వచ్చేశాం. పెద్దలు మాత్రం రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఆయనా లెక్చరర్‌గా చేసేవారు. అది మానేసి ప్రస్తుతం 'సర్వ్' అనే సోషల్ ఆర్గనైజేషన్‌లో పని చేస్తున్నారు. గ్రామాల్లో దళితులు, చెంచుల అభివృద్ది కోసం కృషి చేస్తున్నారు. మాకు ట్రిపులెట్ బేబీస్. ముగ్గురు బాబులు. ప్రస్తుతం ఇంటర్ పూర్తి చేసి పై చదువులకు సిద్ధంగా ఉన్నారు.

ఇన్ని బాధ్యతలు నిర్వర్తించారు. మీరెప్పుడైనా జెండర్ సమస్యను ఎదుర్కొన్నారా?

నేను స్ట్రాంగ్. అందుకే నా జోలికి ఎవ్వరూ రారు. అయితే యూనివర్సిటీలో జెండర్ సమస్యలు చాలా ఉన్నాయి. వీటిపై కచ్చితంగా పని చేసేవాళ్ళం. ఇప్పటికీ చేస్తున్నాం.

సరైన గైడెన్స్ ఇస్తే...

మహిళలు ఓ వ్యక్తిత్వంతో పెరగాలి. చదువుకోవాలి. స్వతంత్రంగా బతికే హక్కు ఉంది అని నమ్మాలి. నీ శరీరంపై నీకు హక్కు ఉండాలి. తనలో ఉన్న శక్తిని గుర్తించాలి. నేను ఆడపిల్లను అనే భావనను పక్కన పెట్టాలి. శారీరకంగా, మానసికంగా స్ట్రాంగ్‌గా ఉండాలి. నా కెరీర్‌లో ఎంతో మంది విద్యార్థులను చూశాను. యువతకు సరైన గైడెన్స్ ఇస్తే మంచి దారిలో వెళతారు. నా దృష్టిలో టీచర్ అంటే పుస్తకాల్లో ఉండేది నాలుగ్గోడల మధ్య చెప్పడం కాదు, సమాజం గురించి, జీవితం గురించి నేర్పాలి. ఉపాధ్యాయులు ఇలా చేయగలిగితే ప్రతి అమ్మాయి, అబ్బాయి ఆణిముత్యాల్లా తయారవుతారు.

ప్రత్యేక చట్టం కావాలి

దేశంలో సమసమాజం రావాలన్నా, కులర హిత సమాజం ఏర్పడాలన్నా, స్త్రీ-పురుషుల మధ్య అంతరాలు తొలగించాలన్నా కులాంతర వివాహాలు చేసుకునే వారికి కొన్ని అవకాశాలు కల్పించాలి. వీరికి రక్షణ కల్పించే ప్రత్యేక చట్టం కావాలి. ముందు ఆ జంటకు ఆర్థికంగా సహకరించాలి. ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. అమ్మాయిలకు ధైర్యం చెప్పాలి. వారి పిల్లలకు అన్నింట్లో 5 శాతం రిజర్వేషన్ కల్పించాలి. అలాగే భద్రత అనేది కీలకం. కాబట్టి వీరి వివాహాలను రికార్డ్ చేయాలి. అన్నింటి కంటే ముఖ్యంమైనది ఇలాంటి వివాహాల పట్ల సమాజానికి అవగాహన కల్పించాలి.

విధాన నిర్ణయాల్లో
భాగస్వామ్యం

విధాన నిర్ణయాల్లో మహిళలకు భాగస్వామ్యం లేదు. మహిళల సమస్యలంటే సంస్కరణ దృష్టితోనే చూస్తున్నారు. మహిళలకు విధాన నిర్ణయాల్లో ప్రాధాన్యం ఇవ్వకుండా స్త్రీ సమానత్వం సాధ్యం కాదు. మన రాష్ట్రంలో మంత్రి మండలిలో ఒక్క మహిళకు అవకాశం ఇవ్వలేదు. వీసీలుగా ఒక్క మహిళను తీసుకోలేదు. ఏండ్లు గడుస్తున్నా మహిళలను ద్వితీయ శ్రేణి పౌరులుగానే చూస్తున్నారు. సమాజంలో సగభాగమైన మనకు అధికారంలో కూడా మన వాటా మనకు రావాలి.

# లక్ష్యం

నాంపల్లి, మేజర్‌న్యూస్ : పడుకున్నవాడు లేచి తిరిగి మళ్లీ పడుకోవడమే జీవితమని కొందరంటున్నారు. 'కలకానిది విలువైనది జీవితం' అన్నాడు.. శ్రీశ్రీ. జీవితం ప్రవాహం, జీవితం నది, జీవితం స్రవంతి. ప్రవాహం నిరంతరం కదులుతుంటుంది. కదలికలేని ప్రవాహం లేదు. నది నిరంతరం చలనంతో ఉంటుంది. అయినా చలించినట్టు కనబడదు. నిరంతరం కదులుతూ కదిలినట్టు కనిపించనిదే జీవితం అంటాడు దాశరథి రంగాచార్య. నది ప్రవాహం జీవనవేగాన్ని సంకేతిస్తున్నది. నీటి పరుగు చైతన్యాన్ని సూచిస్తున్నది. జీవిత ప్రవాహం ప్రచండ వేగంతో వెళ్లిపోతూ ఉంది. అందులో ఎవరెవరి సంస్కారాన్ని బట్టి వాళ్లు తమ సుఖం కోసం కొట్లాడుకుంటున్నారు అంటాడు అసమర్థుని జీవయాత్రలో గోపీచంద్. అసలు మనం సక్రమంగా జీవించలేకపోతున్నాం... జీవితంలో అనేకనేక అవకాశాలు మన ముందు కొస్తుంటాయి. అన్నీ ముఖ్యమనిపించినా ఎదురైన ప్రతి అవకాశం అందివుచ్చుకోలేము. అందుకే జీవితానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికున్న అవకాశాలను పరిశీలించుకుని ముందుకు పోవాల్సి ఉంటుంది. నీటి ప్రవాహాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. ప్రవాహానికి అడ్డువస్తే నీళ్లు అక్కడే ఆగిపోవు. కొత్తదారి వెతుక్కొని కొండల్లో జలపాతాలుగా రాళ్ల మధ్య పాయలుగా, ఇసుకమేటల్లో ఏర్లుగా ప్రయాణాన్ని సాగిస్తాయి. విద్యార్థి అయితే తాను ఏ వృత్తిలో స్థిరపడదలచుకున్నాడో లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలి. అందుకనుగుణమైన కోర్సునే ఎంచుకోవాలి. ఊహల్లో విహరించకుండా వ్యూహంతో చదివితే లక్ష్యం సిద్ధిస్తుంది. ఎక్కడో మారుమూల ప్రాంతంలో పేదరికంతో పోరాడుతూ... గోపాలకృష్ణ ఐఏఎస్ లక్ష్యంగా నిర్దేశించుకుని విజయం సాధించిన అనుభవం మన కండ్లముందే కనబడుతున్నది. "ఒక నదిని దాటడం నీ లక్ష్యమైతే.. అందుకు నావగాని, వంతెన గాని లేకుండా నదిని దాటడం సాధ్యం కాదు" అన్నాడు మావో. అంటే లక్ష్యం మంచిదైనా దాన్ని చేరుకోవడానికి నిర్ణయించుకునే సాధనాలపైన జయపజయాలు ఆధారపడి ఉంటాయి. ఏ లక్ష్య సాధనకైనా క్రమశిక్షణ అవసరం. వ్యక్తిగత లక్ష్యాలతో లాభనష్టాలూ కష్టసుఖాలు ఆయా వ్యక్తుల వరకే పరిమితం అవుతాయి. అదే మన సమాజానికి బాధ్యత వహించినప్పుడు సమిష్టి లక్ష్యంగా మారుతుంది. తప్పుడు లక్ష్యాల వల్ల మనమే కదా నష్టపోయేది అనుకుంటే కుదరదు. దాని ప్రభావం మొత్తం సమాజంపైనా ఉంటుంది. లక్ష్యాలు ఉన్నతమైనవైతే సాధనఎలాంటివైనా పరవాలేదా? శంకరాచార్యుడు జీవాత్మ - బ్రహ్మాత్మల ఏకత్వాన్ని తెలుసుకోవడమే లక్ష్యం అన్నాడు. ఇందుకు జ్ఞాన సంపాదన మార్గమన్నాడు. వీరు వాస్తవ జీవితంతో సంబంధం లేని లక్ష్యాన్ని ఎంచుకున్నారు. కమ్యూనిస్టుల దృష్టిలో జీవిత లక్ష్యం మానవజాతి సుఖసంపదలతో జీవించడం. భౌతికంగానూ, సాంస్కృతికంగానూ అంతకంతకు ఉన్నత శిఖరాలకు అందుకోవడం. ప్రతి మానవుడు తోటి వారితో కలిసి మానసిక శక్తులను అభివృద్ధి చేసుకోవడానికి అంతకంటే ఎక్కువ స్వేచ్ఛ సంపాదించడం. పరాయి పాలనకు స్వస్తిపలికి స్వాతంత్ర్యం సాధించుకునేందుకు భారత ప్రజలు శత సంవత్సరాలు పోరుసల్పారు. ఈ వందేండ్ల స్వాతంత్ర్య పోరాటం మన లక్ష్యంగా ఉన్నది. లక్ష్యం మహోన్నతమైనదని అందరూ అంగీకరించారు. ఏకాభిప్రాయానికి వచ్చారు. కానీ సాధన మార్గం విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవచ్చు. అహింసను జీవిత లక్ష్యంగా పెట్టుకున్న గాంధీ మహాత్ముడే పిరికితనంతో బానిస జీవితం గడపడం కన్న దౌర్జన్యంతో శత్రువును ప్రతిఘటించడం మంచిదన్నాడు. ఉరితీయబడ్డ భగత్‌సింగ్ దేశభక్తిని పొగుడుతూనే అతడు ఎంచుకున్న మార్గం సరైనది కాదంటూ గాంధీజీ పెట్టిన తీర్మానం కాంగ్రెస్‌లో వీగిపోయింది. ఆ కాలంలో దేశం కోసం పోరాడి అమరులైన వారందరు వీరులుగా కీర్తింపబడ్డారు. స్వాతంత్ర్యం సిద్ధించింది. అప్పుడు ఏంచేయాలి అనే ప్రశ్న ముందుకు వచ్చింది. ఒక సమస్యను పరిష్కరిస్తే ఆ సమస్య పరిష్కారంలో మరొక సమస్య పుట్టుకొస్తుంది. ఒక గమ్యాన్ని చేరుకొని అక్కడే ఆగిపోవడం కాదు. ఎప్పటికప్పుడు సమస్త అవకాశాలను వినియోగించుకుంటూ నూతన లక్ష్యాలను చేరుకోవటం. విజయాల మీద విజయాలు సాధిస్తూ కొనసాగించే అనంతయాత్ర, అట్టి యాత్రలో ప్రతిలక్ష్యం ఒక మజిలీ, మరొక లక్ష్యాన్ని సాధించడానికి అదొక ప్రారంభం. నూతన లక్ష్యాలను నిర్దేశించుకునేటప్పుడు మన మార్గం, గమ్యాన్ని బట్టీ పరిస్థితులను బట్టీ కూడా ఉంటుంది. గమ్యాన్ని మరచిపోతే కోరిన లక్ష్యం కాక విరుద్ధమైన ఫలితాలు వస్తాయి. భారత రాజ్యాంగంలో సోషలిజం లక్ష్యంగా ప్రకటించారు. దాన్ని సాధించాలంటే పెట్టుబడిదారీ పద్ధతులు ఎన్నటికీ పనికిరావు. నెరవేరని లక్ష్యాలు పెట్టుకుంటే ఎవరైనా కొంత కాలానికి గందరగోళంలో పడిపోతారు. భవిష్యత్తు చీకటిగా మారుతుంది. మనిషి సంఘ జీవితాన్ని నియంత్రించటానికి రాజ్యం ఏర్పడింది. అది ఏది చెయ్యాలి, ఏది చేయకూడదో చెబుతుంది. అది ఎక్కువ మందిని బాధపెట్టే స్థితికి వస్తుంది. ఆ బాధలు ఏంచేస్తే పోతాయో లక్ష్యం నిర్ణయించుకోవాలి. బాధలు లేని సమాజం కోసం పాటు పడాలి. ఏదీ తనంత తానై నీదరికిరాదు శోధించి సాధించాలి అదే ధీరగుణం అంటాడు శ్రీశ్రీ. అందుకే ఆదర్శ సమాజ నిర్మాణానికి అందరం అంకితమవుదాం. అలిశెట్టి ప్రభాకర్ అన్నట్టు అన్నం ముద్దలాంటి ఆశయాన్ని అందరం కలిసి, పంచుకుందాం. యుద్ధరంగమైన జీవితాన్ని ఒక్కటిగానే ఎంచుకుందాం. రైతాంగ ఆత్మహత్యలు నివారిస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని హామీలిచ్చి కేంద్రంలోను, మధ్యప్రదేశ్‌లోను అందలమెక్కిన బీజేపీ ప్రభుత్వాలు అన్నదాతలపైనే తుపాకీ ఎక్కుపెట్టడం హేయమైన చర్య. ఒకవైపు కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ మరో వైపు రైతులను పిట్టలను కాల్చినట్టు కాల్చిపడేసిన పాలకుల కిరాతకాన్ని ఎంత ఖండించినా తక్కువే. మధ్యప్రదేశ్‌లో రైతులు తాము పండించిన పంటకు మద్దతు ధర కావాలని అడిగారు. ఎన్నికల ముందు బీజేపీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మాత్రమే వారు కోరారు. రైతులపైకి పోలీసులను ఉసిగొల్పి ఆరుగురిని పొట్టనబెట్టుకోవడం దుర్మార్గం. సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ ప్రభుత్వమైనా నిర్వర్తించాల్సిన కనీస బాధ్యత. దీనిని విస్మరించి నిరంకుశంగా అణచివేయాలని చూడడం అప్రజాస్వామికం. మధ్యప్రదేశ్‌లో మొదట ఒక జిల్లాలో ప్రారంభమైన రైతుల ఆందోళన క్రమంగా రాష్ట్రంలోని మిగతా అన్ని జిల్లాలకు విస్తరించింది. మందసోర్, పిప్లియామండీ ప్రాంతాల్లో ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి రైతుల పోరాటాన్ని అణచివేయాలని చూసింది. ఈ పాపంలో శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వానికీ వాటా వుంది. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేండ్లు గడిచినా రైతాంగాన్ని ఆదుకునేందుకు ఎలాంటి చర్య తీసుకోలేదు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. నయా ఉదారవాద విధానాలతో ఇప్పటికే సంక్షుభితంగా మారిన వ్యవసాయరంగం మోడీ ప్రభుత్వ నిర్వాకం వల్ల మరింత తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడింది. మధ్యప్రదేశ్‌లో కాల్పులు దీనికి పరాకాష్ట. కేవలం ఒక్క మధ్యప్రదేశ్‌లోనే కాదు, బీజేపీ పాలిత రాష్ట్రాల్లోను, దాని మిత్రపక్షాలు అధికారంలో వున్న రాష్ట్రాల్లోను రైతు వ్యతిరేక విధానాలు ఉధృతంగా అమలవుతున్నాయి. మొత్తం రైతు ఆత్మహత్యల్లో 60శాతం దాకా ఈ రాష్ట్రాల్లోనే చోటు చేసుకున్నాయని అధికారిక గణాంకాలే వెల్లడిస్తున్నాయి. మొదట గుజరాత్ రైతాంగం వీధుల్లోకి వచ్చింది.

## మొక్కల సంరక్షణ సమాజంలో అందరి బాధ్యత

### మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల




కోదాడ, మేజర్‌న్యూస్ : భావితరాలకు స్వచ్ఛమైన గాలిని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ యంగ్ ఎర్త్ లీడర్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ వాతావరణంలో కాలుష్యం తగ్గాలంటే ప్రతి ఒక్కరు చెట్లను నాటాలని పిలుపునిచ్చారు. చెట్లను పెంచేందుకు గ్రీన్ రెవల్యూషన్ సంస్థ రాష్ట్రవ్యాప్తంగా ఔషధ మొక్కలను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులు పాఠశాలలతో పాటు ప్రతి ఇంట్లో ఔషధ మొక్కలు నాటాలని, తల్లిదండ్రులు బీపి,షుగర్ వంటి ఇతర వ్యాధుల భారీ నా పడకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా తొమ్మిదవ తరగతి విద్యార్థులు 50 మొక్కలను దత్తత తీసుకొని నాటి సంరక్షణ బాధ్యతలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ డివిజన్ విద్యాధికారి సలీం షరీఫ్, సిజిఆర్ ఫౌండేషన్ స్టేట్ కోఆర్డినేటర్ యాశాల వెంకట్ రెడ్డి, సిజిఆర్ సూర్యాపేట జిల్లా కోఆర్డినేటర్ యల్ దేవరాజు, శంకరయ్య పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం మార్కండేయ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్యాంక్ అప్పు ఉన్న ప్రతి ఒక్కరికి రుణమాఫీ చేయాలి

కోదాడ, మేజర్‌న్యూస్ : అప్పులు ఇచ్చేటప్పుడు లేని నిబంధనలు రుణమాఫీలో ఎందుకు అని షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి అని, రుణమాఫీ కాలయాపన చేయడం కోసం దరఖాస్తులు స్వీకరణఅని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మెదరమెట్ల వెంకటేశ్వరరావు ప్రభుత్వం విమర్శించారు. కోదాడ పట్టణంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కోదాడ ఆర్డీవో కార్యాలయం ముందు రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ రుణాలు మంజూరు చేసేటప్పుడు లేని నిబంధనలు రుణమాఫీలో విధించడం వల్ల 70 శాతం రైతులకు రుణమాఫీ పోందలేని పరిస్థితి ఏర్పడింది అని, ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకు అప్పు ఉన్న ప్రతి రైతు కు రుణమాఫీ చేయాలని, రేషన్ కార్డు నిబంధనలు తొలగించి, పహణి నకల మీద రుణం తీసుకుని రైతులకు రుణమాఫీ వర్తింపజేయాలని, రెండు లక్షల రూపాయలు పైన అప్పు ఉన్న దానితో సంబంధం లేకుండా ప్రభుత్వం రెండు లక్షల రూపాయలు రైతు ఎకౌంటుకు జమ చేయాలని, డిమాండ్ చేశారు. అనంతరం ఇంచార్జి డీఏవోబి అనిల్ బాబుకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు జై.బసవయ్య, దేవర వెంకటరెడ్డి, షేక్ సైదా, సిహెచ్ భీమయ్య వి.రాములు, డి.శ్రీనివాస్, సూర్యనారాయణ, రాంబాబు, రహీం పాల్గొన్నారు.




## ఆదర్శ కమ్యూనిస్టు నాయకుడు కామ్రేడ్ కుక్కడపు ప్రసాద్



కోదాడ, మేజర్‌న్యూస్ : పేద ప్రజల కోసం,అనిత్యం వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేసే వ్యక్తి కుక్క డప్పు ప్రసాదు ఆదర్శనీయుడని అని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. కోదాడ పట్టణం సుందరయ్య భవన్‌లో శుక్రవారం కుక్కడపు ప్రసాద్ నాలుగో వర్ధంతి సభ ఎం ముత్యాలు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రసాద్ నడిగూడెం మండలం రామపురం గ్రామంలో పుట్టి విద్యార్థి దశ నుండి వామపక్ష ఉద్యమాలకు ఆకర్షితులై నాటి నుండిచనిపోయేంతవరకు ఎర్రజెండా మార్క్సిస్టుపార్టీ నాయకుడుగా నిస్వార్థంగా పనిచేశారన్నారు. కోదాడ పట్టణంలో సిపిఎం పార్టీతో పాటు, ప్రజాసంఘాలు నిర్మాణం చేయడం ప్రసాద్ ప్రముఖ పాత్ర పోషించారని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం సిపిఎం పార్టీ ప్రతి కార్యకర్త ముందుకు రావాలనికోరారు. ఈ కార్యక్రమంలోసిపిఎం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ ఎస్ సూర్యనారాయణ, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జుట్టుకొండ బసవయ్య, దేవవరం వెంకటరెడ్డి, జె.నరసింహారావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు, సిపిఎం పట్టణ కార్యదర్శి ఎం.ముత్యాలు, నాగటి రాములు, కౌల్దర్ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు షేక్ సైదా, పట్టణ కమిటీ సభ్యులు కుక్క డప్పు నళిని, దాసరి శ్రీనివాస్, షేక్ రెహమాన్, జి.మరియ, కుక్కడపు బాబు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అనంతగిరి మండల అభివృద్ధికి నిధులు కేటాయించడం పట్ల హర్షం



కోదాడ, మేజర్‌న్యూస్ : అనంతగిరి మండల అభివృద్ధికి, గ్రామపంచాయతీ భవనాలకు అంగనవాడి భవనాలకు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు నిధులు కేటాయించడం పట్ల మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వెలబుచ్చారు. మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన మండల కాంగ్రెస్ కమిటీ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మండలానికి రెండు కోట్ల 16 లక్షల రూపాయలతో 6 నూతన గ్రామపంచాయతీ భవనాలు, అదేవిధంగా 8 అంగన్వాడీ కేంద్రాలకు నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. నిధులు మంజూరు చేసినందుకు మండల కాంగ్రెస్ పార్టీ తరఫున మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, శాసనసభ్యురాలు పద్మావతి రెడ్డిలకి మండల పార్టీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి, దేగ కొండయ్య, వెంపటి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ కోటేశ్వర రావు, మండల ఉపాధ్యక్షులు ధరావత్ కృష్ణ నాయక్, చిలకమూడి శ్రీను, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం వెంకటరెడ్డి, అమీనాబాద్ మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగుల్ మీరా, పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రాజెక్టు పూర్తి చేసిన సందర్భంగా ధ్రువీకరణ పత్రం అందజేత



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ మండలంలోని కాపుగల్లు సహకార సంఘంలో స్టాఫ్ అసిస్టెంట్గా పనిచేస్తున్న లక్ష్మి హెచ్ఆర్ పాలసీ ప్రకారం ఉద్యోగం రెగ్యులర్ కావడంతో, రాష్ట్ర సహకార శాఖ ఆదేశాల మేరకు హైదరాబాద్ కేంద్ర కార్యాలయంలో శిక్షణ పొంది తిరిగి కాపుగల్లు సొసైటీలోనే ప్రాజెక్ట్ వర్క్ విజయవంతంగా పూర్తి చేసినందుకు సంఘ చైర్మన్ నంబూరు సూర్యం ఆమెకు ధ్రవ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నంబూరు సూర్య మాట్లాడుతూ ప్రైవేటు ప్రెసిడెంట్ గా పనిచేసి రెగ్యులర్ ఉద్యోగం పొందడం లక్ష్మీ పనితీరుకు నిదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సీఈఓ తో పాటు డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

## వసతి గృహాలను ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర టాస్క్ ఫోర్స్ టీం



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ, హుజూర్‌గర్ నియోజకవర్గంలో గల పలు గురుకుల పాఠశాలను, అంగన్వాడి సెంటర్లను రాష్ట్ర స్పెషల్ టాస్క్ ఫోర్స్ టీం ఓఎస్డి ఎం ప్రభాకర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. చిలుకూరులోని అంగన్వాడి సెంటర్‌తో పాటు ఆకుపాములలో గల బీసీ బాలుర గురుకుల పాఠశాల, చిలుకూరు మీట్స్ కళాశాలలో గల బిసి మహిళా గురుకుల పాఠశాలతో పాటు హుజూర్నగర్‌లోని మైనారిటీ, సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలను వారు తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో భాగంగా పాఠశాల ఆవరణలు పరిశుభ్రంగా ఉన్నాయా లేదా, విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకొని వారితో పాటు కలిసి భోజనం చేశారు. అదేవిధంగా బియ్యం నాణ్యతను, వంట సామాగ్రిని ఉపయోగించే సరుకులను ఎక్కడ స్టోర్ చేస్తున్నారు అని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని మెనూ ప్రకారం ఇవ్వాలని, క్వాలిటీ వంట సరుకులు తీసుకురావాలని ఆయా పాఠశాలల ఉపాధ్యాయులకు సూచించారు. ఈ తనిఖీలలో టాస్క్ ఫోర్స్ స్పెషల్ ఆఫీసర్ లక్ష్మారెడ్డి, ఎస్ఐ జంగయ్య, కోదాడ డిటిసిఎస్ ఎం రామ్ రెడ్డి పాల్గొన్నారు.



## సర్టిఫికెట్ కోర్సులకి ధరఖాస్తులు పొడిగింపు

### ప్రీ స్కూల్ టీచర్ ట్రైనింగ్ బ్యూటిషియన్ అడ్మిషన్లు ప్రారంభం

కోదాడ, మేజర్‌న్యూస్ : 2024 -25 విద్యా సంవత్సరానికి రాష్ట్ర ఇంటర్మీడియట్ ఒకేషనల్ ఎడ్యుకేషన్ ద్వారా వృత్తి విద్య సర్టిఫికెట్ కోర్సులకు అడ్మిషన్ల ప్రారంభమైనట్లు కోదాడ లక్ష్య ఎడ్యుకేషన్ అకాడెమీ కోఆర్డినేటర్ అనంతుల సతీష్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తమ అకాడమీలో కొర్సులు ల్యాండ్ సర్వేయర్(6నెలలు), బ్యూటిషన్ (6నెలలు), ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్(12నెలలు) కోర్సులకు విద్య సంవత్సరానికి అడ్మిషన్లు సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు, విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పదో తరగతి పాసైన వారు, ఆ పై చదివిన వారందరికీ అవకాశం ఉందని అన్నారు. రాష్ట్రంలో ల్యాండ్ సర్వేర్ కోర్సులకు, బ్యూటిషన్, ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్ కోర్సులకు మంచి భవిష్యత్తు ఉందని తెలిపారు. స్వల్పకాలిక వృత్తి విద్య కోర్సులకు ప్రవేశాల విడుదల ప్రభుత్వ గుర్తింపు పొందిన ఇంటర్మీడియట్ బోర్డు ద్వారా సర్టిఫికెట్లు జారీ చేసినట్లు తెలిపారు. స్వల్పకాలిక కోర్సులు పూర్తిచేసి ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు పొందవచ్చున్నారు. అడ్మిషన్ కావాలనుకున్నవారు ఈ నెల 31 వరకు పొడగించినట్లు తెలిపారు. ఈ అవకాశం కావలిసిన సర్టిఫికెట్లు పది తరగతి మేమో, ఆధార్ కార్డు జీరక్స్, పాస్ ఫోటో తీసుకొని రాగలరు మరిన్ని వివరాలకు లక్ష్యా డిస్టెన్స్ అకాడమీకి చెందిన ఫోన్ నంబర్లకు 9542107771, 7981528312 సంప్రదించాలని కోరారు.

# విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండలంలోని తమ్మడపల్లి ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులకు నాంపల్లి మండలం లింగోటం గ్రామానికి చెందిన మిర్యాల రంజిత్ కుమార్ శుక్రవారం విద్యార్థులకు నోట్ బుక్స్, జామెట్రీ బాక్స్, పెన్నులు, పెన్సిల్ వారికి అందజేసి చదువులో చురుకుగా ఉండాలని వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉమా శంకర్ రావు, శ్రీలత, సూర్య రిపోర్టర్ గొట్టిముక్కుల ప్రకాష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఊంజల్ సేవా ఉత్సవం



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రంలో యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం శుక్రవారం ఆలయంలో నిత్య పూజలతో పాటు సంప్రదాయ పర్వాలు నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభులకు ఆస్థాన పరంగా పూజించిన తదుపరి సాయంత్రం వేళ ఆండాళ్ అమ్మవారి ప్రత్యేక అలంకరణలతో తీర్చిదిద్ది ఉంజల్ సేవా ఉత్సవాన్ని చేపట్టారు. ముత్యాల పల్లకి పై అలంకృత అయిన అమ్మవారిని ఆరాధిస్తూ పూజారులు హారతి నివేదించారు. ఆస్థాన విద్వాంసులు సన్నాయి రాగాలు డోలు వాయిద్యాలు మేళతాళాలతో సంకీర్తనలు పలికించి అమ్మవారికి నివేదన సమర్పించారు. ప్రధాన ఆలయంలో శుక్రవారం పురస్కరించుకొని ఆండాళ్ అమ్మవారి ఉంజల్ సేవ మహోత్సవం ఆలయ అర్చకులు నిర్వహించారు. శుక్రవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 14,71,500.

# యువత మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు

## పోచంపల్లి ఎస్సై కె.భాస్కర్ రెడ్డి

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : యువత మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దని ఎస్సై కే.భాస్కర్ రెడ్డి అన్నారు. శుక్రవారం భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని భీమనపల్లి గ్రామంలో మత్తు పదార్థాలు నిర్మూలనలో యువత పాత్రపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ సైబర్ నేరాలపట్ల, చైన్ స్నాచింగ్ పట్ల అప్రమత్తంగా ఉండి 100 నెంబర్‌కి డయల్ చేయాలని తెలిపారు. అపరిచిత వ్యక్తులకు ఓటీపీ, పాస్వర్డు చెప్పొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది శ్రీను, రాజశేఖర్, వినోద్ కుమార్, వెంకటేష్, గోవర్ధన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# రైతులు ఆయిల్‌ఫామ్ తోటల సాగుతో అధిక ఆదాయం పొందండి

## అర్హులైన రైతులందరికి రుణమాఫీ చేస్తాం

## కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్





నాగారం మేజర్ న్యూస్ః ప్రస్తుతం మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న ఆయిల్‌ఫామ్ తోటలను సాగు చేసినట్లయితే రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. అయిల్‌ఫామ్ మేఘ ప్లాంటేషన్ డ్రైవ్‌లో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో కమటం జయమ్మ నూతనంగా సాగు చేస్తున్నటువంటి ఆయిల్ ఫామ్ మొక్కలు నాటే కార్యక్రమంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కెట్లో డిమాండ్ ఉన్న ఆయిల్ ఫామ్ తోటలను సాగు చేసి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని తెలిపారు. ఆయిల్‌ఫామ్ తోటనాటిన నాలుగవ సంవత్సరం నుండి దిగుబడి ప్రారంభమవుతుందని తెలిపారు. అయిల్‌ఫామ్ సాగుచేసే రైతులకు ప్రభుత్వం బిందు సేద్యం, ఎరువులకి, అంతర పంటలకు రాయితీలు ఇస్తుందన్నారు. ఎరువులు, అంతలపంటల యాజమాన్యానికి ఒక ఎకరానికి 4200 రూపాయలు చోప్పున మొదటి నాలుగు సంవత్సరాలు ప్రోత్సాహకంగా ఇవ్వబడునని, గరిష్టంగా ఒక రైతుకు 12.5 ఎకరాల వరకు డ్రిప్ రాయితీ వర్తిస్తుందని, నమ్మకమైన నీటి వసతి గల రైతులు లాభదాయకమైన ఆయిల్‌ఫామ్ ఫంటను సాగు చేసి అధిక ఆదాయం పొందవచ్చునని తెలిపారు. ఒక ఎకరానికి దిగుబడి పది టన్నుల వరకు వస్తుందని మొదటి నాలుగు సంవత్సరాల వరకు అంతర పంటలుగా ప్రస్తుతం మార్కెట్లో బాగా డిమాండ్ ఉన్న కూరగాయలను, వాణిజ్య పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. ఆయిల్ ఫామ్ తోటలు సాగు చేయాలన్నారు. ఆసక్తి గత రైతులు ఉద్యాన శాఖ అధికారులకు ధరఖాస్తు చేసుకోవాలని కోరారు.

***అందరికి రుణ మాఫీ చేస్తాం***

రుణమాఫీ కానీ రైతులు ఎవరు అధైర్యపడొద్దని మండలంలోని వ్యవసాయ అధికారులకు వ్యవసాయ విస్తరణ అధికారులకు రుణమాఫీ కానీ వారు వివరాలు ఇచ్చినట్లయితే వాటిని పరిష్కారం చేస్తామన్నారు. రెండు లక్షల పైన ఋణం ఉన్న రైతులు బ్యాంకు వారికి మీరు కట్టాల్సిన ఋణం చెల్లించినట్లయితే ప్రభుత్వం చేయాల్సిన రెండు లక్షల రుణమాఫీ అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి టి. నాగయ్య, ప్రాంతీయ ఉద్యాన అధికారులు ఎం. మహేష్, ప్రమిత మండల వ్యవసాయ అధికారి కృష్ణకాంత్, ఆయిల్ సీడ్స్ ఆఫీసర్ శ్రీకాంత్, ఉద్యాన శాఖ సిబ్బంది నరహరి, నరేష్, పతంజలి ఆయిల్ ఫామ్ డిజిఎం బి. యాదగిరి, మేనేజర్ హరీష్, ఫీల్డ్ ఆఫీసర్ అశోక్, క్షేత్ర సహాయకులు రంగు ముత్యంరాజు, భద్రాచలం, కరుణాకార్, రైతులు రవీందర్, అశోక్‌రెడ్డి, మల్యాల అశోక్, జలేందర్ రెడ్డి, జగదీష్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ జిల్లా ఆసుపత్రిలో దారుణం

## వైద్యుల నిర్లక్ష్యంతో కుర్చీలోనే డెలివరి అయినా మహిళా



దేవరకొండ మేజర్ న్యూస్ః నల్గొండ జిల్లా నేరేడుగొమ్ము గ్రామానికి చెందిన నల్లవెల్లి అశ్విని భర్త ఆంజనేయులు. వారు గురు వారం రాత్రి నల్గొండ జిల్లాలోని దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తే అక్కడ డాక్టర్లు లేరని నల్గొండకు తీసుకెళ్లాలి అని భయభ్రాంతులకు గురిచేసి అక్కడి నుంచి పంపించారు. అక్కడి నుండి అంబులెన్స్‌లో నల్గొండ జిల్లా ఆసుపత్రికి వస్తే ఇక్కడికి ఎందుకు వచ్చారు. మూడో కాన్పుకి దేవరకొండలో చేయించక అని తిట్టారు. ఈ క్రమంలో అశ్విని బయట కుర్చీలోనే కూర్చోబెట్టారు. నర్సులు, పెయిన్స్ వస్తున్నాయి అని చెప్పినప్పటికి పట్టించుకోలేదు. తీవ్ర నొప్పులతో బాధపడుతూ కుర్చీలోనే డెలివరీ అయింది. కుర్చీ కింద తీవ్ర రక్తస్రావం జరిగింది. అప్పుడు అందరూ వచ్చి హడావిడి చేసి తిరిగి పేషంట్ పేరెంట్స్‌ని తిట్టడం గమనార్హం. ఆ తరువాత లోపలికి తీసుకెళ్లారు. అక్కడ చూసిన వారందరూ డాక్టర్, నర్సులను తిట్టారు. ఇలాంటి పరిస్థితి మరెవ్వరికి రాకూడదని బాధితురాలు భర్త ఆంజనేయులు డిమాండ్ చేశారు. డ్యూటీలో ఉన్న డాక్టర్ నర్సులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# యాదాద్రి థర్మల్ ప్లాంట్ భూ నిర్వాసితులకు వెంటనే న్యాయం చేయాలి

## లంబాడి ఐక్య వేదిక కో ఆర్డినేటర్ సూర్య నాయక్



దామరచర్ల మేజర్ న్యూస్ః యాదాద్రి థర్మల్ ప్లాంట్ భూ నిర్వాసితులకు వెంటనే న్యాయం చేయాలని లంబాడి ఐక్య వేదిక కో ఆర్డినేటర్ సూర్య నాయక్ డిమాండ్ చేశారు. ఈ విషయంపై ఉపముఖ్యమంత్రికి లెట ర్ పంపారు. యాదాద్రి థర్మల్ ప్లాంట్ లో ఇల్లు, పంట పోలాలు సర్వం కోల్పోయామని 2015 నుంచి ఇప్పటివరకు ఆర్ అండ్ ఆర్, ల్యాండ్ లూజర్లకు ఉద్యోగ అవకాశాలు కల్పించలేదన్నారు. గత బీఆర్ ఎస్ ప్రభుత్వం ప్రతి నెల నిరుద్యోగ భృతి ఇస్తామని రెండు సంవత్సరాలలో పూర్తిగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పి 8 సంవత్సరాలు కాలయాపలన చేశారన్నారు. ఈ ప్రభుత్వంలో అయినా ఉద్యోగాల విషయంలో న్యాయం జరుగుతుందని ఎదురుచూస్తున్నామన్నారు. బ్రతుకుదెరువు కోసం కూళీ పనులు చేస్తున్నారని, కొందరు వలస వెళ్లారన్నారు. జెన్కో సంస్థ వారు బయట వాళ్లకు ఉద్యోగాలు కల్పిస్తూ అర్హులైన మమ్మల్ని పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం త్వరతగతిన మా సమస్యలు పట్టించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లంబాడి ఐక్యవేదిక నాయకులు, భూ నిర్వాసితులు, నిరుద్యోగులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యశాల ఆధ్వర్యంలో ప్రజల వద్దకే వైద్యం

గుండాల మేజర్ న్యూస్ః గుండాల మండల కేంద్రంలో ఎన్సీడీ కార్యక్రమంలో భాగంగా గుండాల ఎస్సీ కాలనీ వద్ద ఎన్సీడీ నిర్వాహకురాలు పార్వతి ఏఎన్ఎం స్వర్ణ ప్రజల వద్దకు వెళ్లి వారి బిపి, షుగర్ చెక్ చేసి వాటికి అవసరమైన మందులు అందిస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్నారు. ఇటీవల గ్రామంలో విజృంభిస్తున్న డెంగ్యూ, మలేరియాల టైఫాయిడ్ దోమకాటుకు దూరంగా ఉండాలని ప్రజలు అవగాహన కల్పిస్తూ ప్రజల వద్దకే ప్రభుత్వ వైద్యం అనే నినాదంతో వైద్యశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ ఆవుల సుజాత, మేకల కలమ్మ, సిరిపురం ఐలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

